Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 70 | ఆదివారం 03 ఆగస్టు 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## భారత్ ఎకానమీ 'డెడ్' అన్న ట్రంప్..

- గట్టిగా బదులిచ్చిన ప్రధాని మోదీ
- ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్
- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందన్న ప్రధాని
- 2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక
- ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య
- ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ

2లో



## రాబర్ట్ వాద్రాకు చుక్కెదురు

- భూ కుంభకోణం కేసులో ఢిల్లీ కోర్టు నోటీసులు
- ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఎదురుదెబ్బ
- షికోహ్‌పూర్ భూ ఒప్పందాల కేసులో ఢిల్లీ కోర్టు నోటీసులు
- మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్ స్వీకరణ
- వాద్రాతో పాటు మరో 10 మందికి కూడా కోర్టు నుంచి పిలుపు
- ఆగస్టు 28న తదుపరి విచారణకు హాజరు కావాలని ఆదేశం

2లో

### రాజ్యాంగ రక్షణకు
## రాజ్యాంగమే ఆయుధం

**- కాంగ్రెస్ 'న్యాయ సదస్సు'లో రాహుల్ ఈసీపై మరోమారు ఫైర్**

న్యూఢిల్లీ -సూర్య వాస్తవం, ఆగస్టు 2:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్ని స్తోందని, దీనిని పరిరక్షించుకోవడానికి మనమంతా కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) లీగల్ సెల్, మానవ హక్కులు, సమాచార చట్టం సెల్ ఆధ్వర్యంలో శనివారం



ఇక్కడి విజ్ఞాన్ భవన్‌లో వార్షిక న్యాయ సదస్సు – 2025 నిర్వ హిం చారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే,

- మిగతా 2లో..

## పీఎం కిసాన్ నిధుల విడుదల..

- అన్నదాతల ఖాతాల్లో రూ.20,500 కోట్లు జమ
- పీఎం కిసాన్ పథకం 20వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ
- దేశవ్యాప్తంగా 9.7 కోట్ల రైతుల ఖాతాల్లోకి రూ.20,500 కోట్లు జమ
- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన కార్యక్రమంలో నిధుల విడుదల
- రైతులకు పెట్టుబడి సాయం అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం



న్యూఢిల్లీ -సూర్య వాస్తవం, ఆగస్టు 2:

దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు ప్రధాని నరేంద్ర మోదీ శుభవార్త అందించారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' పథకంలో భాగంగా 20వ విడత ఆర్థిక సాయాన్ని శనివారం విడుదల చేశారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని, వారణాసిలో

- మిగతా 2లో..

- రూ. 26 వేల కోట్లకు తక్షణ ఆమోదం, లక్ష కోట్లకు హామీ
- 5233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సీఎం అడగ్గానే.. రూ. 26 వేల కోట్ల కొత్త ప్రాజెక్టులకు గడ్కరీ ఆమోదం
- ఈ ఆర్థిక సంవత్సరంలో మరో లక్ష కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి హామీ
- సంపద సృష్టికి రహదారులే కీలకమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- గడ్కరీ అంటే వేగం, పట్టుదల అని కొనియాడిన సీఎం

### విజయవాడ-హైదరాబాద్‌కు
## గ్రీన్ ఎక్స్‌ప్రెస్ హైవే

అమరావతి-సూర్య వాస్తవం, ఆగస్టు 2:

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీ అండగా నిలిచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, వేదిక పైనుంచే ఏకంగా రూ. 26,000 కోట్ల విలువైన ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా, ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రాష్ట్రానికి మరో రూ. 1 లక్ష కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించి, రాష్ట్ర అభివృద్ధి పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. శనివారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 2,852 కోట్ల విలువైన



జాతీయ రహదారి ప్రాజెక్టులను జాతికి అంకితం చేయడంతో పాటు, రూ. 2,381 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- మిగతా 2లో..

## రైతుల ఖాతాల్లోకి రూ.7వేలు

- 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,000 జమ
- ఏటా రూ.20,000 ఇస్తామన్న హామీలో భాగంగా తొలి విడత సాయం విడుదల
- వ్యవసాయానికి సాంకేతికతను జోడించి రైతులకు అండగా ఉంటామని వెల్లడి
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని ప్రకటన



దర్శి-సూర్య వాస్తవం, ఆగస్టు 2:

ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీని నెరవేర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేసింది. సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ముఖ్యమైన 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్'

- మిగతా 2లో..

### కూల్చివేతలతో గత ప్రభుత్వం మొదలైంది..

- కూటమి ప్రభుత్వం రోడ్లు నిర్మిస్తోంది: పవన్ కళ్యాణ్
- ఒక దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలేనని పవన్ కళ్యాణ్ వ్యాఖ్య
- ఏపీలో రూ. 5 వేల కోట్లతో 29 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసినట్లు వెల్లడి
- 78 ఏళ్లుగా రోడ్లు లేని గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేస్తున్నామన్న పవన్ కళ్యాణ్



2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఏసీబికి ఎదురుదెబ్బ

- సాంకేతిక కారణాలతో 15 కేసులు రద్దు
- నోటీపై చేయని పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు
- హైకోర్టు సంచలన తీర్పు



అమరావతి -సూర్య వాస్తవం, ఆగస్టు 2:

ఏసీబీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థ రిజిస్టర్ చేసిన 15 అవినీతి

- మిగతా 2లో..

### జగన్‌కు కేజీకి, టన్నుకు తేడా తెలియదు

- జగన్‌పై తీవ్రంగా మండిపడిన హోంమంత్రి వంగలపూడి అనిత
- మామిడి కాయలు తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని విమర్శ
- రైతుల విషయంలో రాజకీయం చేయవద్దని హితవు



అమరావతి-సూర్య వాస్తవం, ఆగస్టు 2:

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై

- మిగతా 2లో..

# పీఎం కిసాన్ నిధుల విడుదల..

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన ఓ కార్యక్రమంలో బటన్ నొక్కి నిధులను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ విడతలో భాగంగా సుమారు 9.7 కోట్ల మంది అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,500 కోట్లు జమ అయ్యాయి. రైతులకు పంట పెట్టుబడి ఖర్చుల భారాన్ని తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఏటా రూ.6,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ఈ మొత్తాన్ని మూడు సమాన వాయిదాల్లో, అంటే ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ.2,000 చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. తాజా విడుదలతో అన్నదాతలకు వ్యవసాయ పనుల కోసం కీలకమైన పెట్టుబడి సాయం అందినట్లయింది. ఈ పథకం కింద 19వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదల చేసింది. ఆ సమయంలో బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో దాదాపు 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్లకు పైగా సాయాన్ని అందించింది. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 19 విడతల్లో సుమారు 11 కోట్ల మంది రైతులకు రూ.3.46 లక్షల కోట్లకు పైగా ఆర్థిక చేయూత లభించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

### రాజ్యాంగ రక్షణకు
# రాజ్యాంగమే ఆయుధం

(మొదటిపేజీ తరువాయి)

సీనియర్ నాయకులు అభిషేక్ సింఘ్వీ, ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించే పోరాటంలో మనకున్న అతిపెద్ద ఆయుధం కూడా రాజ్యాంగమేనని అన్నారు. దేశానికి మూల చట్టమైన రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం ద్వారానే ఈ పోరాటంలో విజయం సాధించగలమని ఆయన అన్నారు.

**మరో 15 సీట్లు రాకపోయివుంటే..**

ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి)పైన రాహుల్ మరోమారు విరుచుకుపడ్డారు. మరో 15 సీట్లు రాకపోయివుంటే ప్రధానమంత్రి అయ్యేవారే కాదని తెలిపారు. 2014 నుంచి ఎన్నికల సంఘం తప్పుల మీద తప్పులు చేస్తూనేవుందని ఆయన ఆరోపించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతూనేవుందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని పేర్కొన్నారు. మరో 15 సీట్లు రాకపోయుంటే మోడీ ప్రధాని కాకపోయేవారని తెలిపారు. బిజెపికి ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని తన ఆరోపణలను పునరుద్ఘాటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా తనకు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో అవకతవకలపై తాము దర్యాప్తు చేస్తున్న సమయంలో ఓ నియోజకవర్గ ఓటరు జాబితాలో 6.5 లక్షల మంది ఓటర్లలో 1.5 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నట్లు తేలిందని రాహుల్ వెల్లడించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరిగిందని పునరుద్ఘాటించారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఇసి పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్‌పై విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. బిజెపి కోసం ఇసి ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని పేర్కొన్న సంగతి విదితమే. అయితే రాహుల్ ఆరోపణలు నిరాధారమైనవని ఎన్నికల సంఘం ప్రకటించింది. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

### విజయవాడ-హైదరాబాద్‌కు
# గ్రీన్ ఎక్స్‌ప్రెస్ హైవే

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ, సంపద సృష్టికి రహదారులే మూలమని స్పష్టం చేశారు. "ఉదయం అన్నదాత సుఖీభవతో సంక్షేమానికి శ్రీకారం చుట్టాం. సాయంత్రం రహదారుల వంటి అభివృద్ధి కార్యక్రమాలతో సంపద సృష్టికి బాటలు వేస్తున్నాం. ఇది చరిత్రాత్మకమైన రోజు" అని ఆయన అభివర్ణించారు. నితిన్ గడ్కరీని 'పట్టుదల, కృషి, వేగానికి నిలువుటద్దం' అని కొనియాడిన చంద్రబాబు, ఆయన మాటలు అభివృద్ధిని ఆకాంక్షించే వారికి సంగీతంలా ఉంటాయని అన్నారు. గతంలో కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగా గడ్కరీ పోలవరం ప్రాజెక్టుకు ప్రాణం పోశారని గుర్తుచేశారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో పూర్తి సహకారం అందిస్తామని, పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని చంద్రబాబు కేంద్రానికి హామీ ఇచ్చారు. మహారాష్ట్రతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను కూడా తమ సొంత రాష్ట్రంగా భావించి అభివృద్ధికి సహకరించాలని ఆయన గడ్కరీని కోరారు. సీఎం విజ్ఞప్తి మేరకు విజయవాడ-హైదరాబాద్, విజయవాడ-మచిలీపట్నం రహదారులను ఆరు వరుసలుగా విస్తరించడం, గుంటూరు-వినుకొండ మధ్య నాలుగు వరుసల రహదారి వంటి కీలక ప్రాజెక్టులకు గడ్కరీ వేదికపై నుంచే ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో రవాణా వ్యవస్థ మరింత పటిష్టం కానుంది. గడ్కరీ స్ఫూర్తితోనే హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించామని, ఇప్పుడు అమరావతికి కూడా 189 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డుకు ఆమోదం లభించిందని సీఎం హర్షం వ్యక్తం చేశారు.

### జగన్‌కు కేజీకి,
# టన్నుకు తేడా తెలియదు

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత తీవ్రంగా విమర్శలు గుప్పించారు. పొగాకు రైతుల వద్దకు వెళ్ళిన జగన్మోహన్ రెడ్డి కేజీకి, టన్నుకు తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. మామిడి రైతుల వద్దకు వెళ్లి మామిడి కాయలు తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. శనివారం గజపతి నగరం వ్యవసాయ మార్కెట్ యార్డులో 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' తొలి విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల విషయంలో రాజకీయం చేయరాదని హితవు పలికారు. రాజకీయం చేసేందుకు వైసీపీ నాయకులు వ్యవసాయాన్ని అడ్డుపెట్టుకుంటున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాలకు మేలు చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఉద్దేశపూర్వకంగా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యవసాయం అంటే ఎంతో ఇష్టమని, రీసర్వేలో రైతుల ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు సాంకేతికతను వినియోగించుకోవాలని, ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.

# రైతుల ఖాతాల్లోకి రూ.7వేలు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెం గ్రామంలో పచ్చని పొలాల మధ్య రైతన్నలతో కలిసి ఆయన ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి తొలి విడతగా రూ.7,000 చొప్పున నేరుగా జమ చేశారు. ఈ పథకం కింద రైతులకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.5,000, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ వాటాగా రూ.2,000 కలిపి మొత్తం రూ.7,000 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ఒక్క విడతలోనే రాష్ట్రంలోని రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,343 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా



రైతులతో ముచ్చటించిన చంద్రబాబు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ఈ పథకాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. "రైతుల కళ్లలో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలన్నదే నా కోరిక. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుండటం చెప్పలేని సంతృప్తినిస్తోంది," అని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి తెస్తామని, ఏ పంట వేస్తే లాభాలు వస్తాయో అధ్యయనం చేసి సూచనలు అందిస్తామని భరోసా ఇచ్చారు. రైతులకు ఇతర పథకాల ద్వారా కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీలను పెంచామని, ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని గుర్తుచేశారు. మహిళల కోసం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, దీపం పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. పథకం అమలులో రైతులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి కోసం ప్రత్యేక పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్ (155251) ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు.

# భారత్ ఎకానమీ 'డెడ్' అన్న ట్రంప్..

- గట్టిగా బదులిచ్చిన ప్రధాని మోదీ
- ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్
- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందన్న ప్రధాని
- 2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక
- ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య
- ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం, ఆగస్టు 2:**

భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు.

ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది.

గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు. ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.

# రాబర్ట్ వాద్రాకు చుక్కెదురు

- భూ కుంభకోణం కేసులో ఢిల్లీ కోర్టు నోటీసులు
- ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఎదురుదెబ్బ
- షికోహ్‌పూర్ భూ ఒప్పందాల కేసులో ఢిల్లీ కోర్టు నోటీసులు
- మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్ స్వీకరణ
- వాద్రాతో పాటు మరో 10 మందికి కూడా కోర్టు నుంచి పిలుపు
- ఆగస్టు 28న తదుపరి విచారణకు హాజరు కావాలని ఆదేశం

**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం, ఆగస్టు 2:**

కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాకు షికోహ్‌పూర్ భూ ఒప్పందాల కేసుకు సంబంధించి ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు శనివారం విచారణకు స్వీకరించింది. ఈ మనీలాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాతో పాటు మొత్తం 11 మందికి కోర్టు నోటీసులు పంపింది. తదుపరి విచారణను ఆగస్టు 28వ తేదీకి వాయిదా వేసింది. ఆ రోజున వాద్రా తన వాదనలను కోర్టు ముందు వినిపించాల్సి ఉంటుంది. గురుగ్రామ్‌లోని షికోహ్‌పూర్ గ్రామంలో 3.53 ఎకరాల భూమిని అక్రమ మార్గాల్లో కొనుగోలు చేశారనే ఆరోపణలపై రాబర్ట్ వాద్రా సహా పలువురిపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ లావాదేవీల ద్వారా వచ్చిన నేరపూరిత ఆదాయాన్ని వాద్రా నియంత్రణలో ఉన్న పలు కంపెనీల ద్వారా మళ్లించినట్లు దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా, వాద్రాకు చెందిన మెసర్స్ స్కై లైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో పాటు ఇతర ఆస్తులను ఈడీ ఇప్పటికే అటాచ్ చేసింది. వాటి మొత్తం విలువ రూ. 37.64 కోట్లుగా పేర్కొంది. ఈ కేసుకు మూలం 2008లో గురుగ్రామ్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్. మెసర్స్ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి వాద్రా కంపెనీ తప్పుడు ధ్రువపత్రాలతో రూ. 7.5 కోట్లకు భూమిని కొనుగోలు చేసిందని పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత 2012లో, అదే భూమిని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్‌కు రూ. 58 కోట్లకు విక్రయించడం తీవ్ర వివాదానికి దారితీసింది.

అప్పట్లో హర్యానాలో ల్యాండ్ కన్సాలిడేషన్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్న అశోక్ ఖేమ్కా, రాష్ట్ర నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొంటూ ఈ భూమి మ్యుటేషన్‌ను రద్దు చేశారు. ఆయన నిర్ణయం అప్పట్లో పెద్ద రాజకీయ దుమారాన్ని రేపింది. అప్పటి నుంచి ఈ భూ ఒప్పందంపై న్యాయపరమైన, పరిపాలనపరమైన దర్యాప్తు కొనసాగుతోంది. తాజా పరిణామంతో ఈ కేసు మళ్లీ వార్తల్లోకి ఎక్కింది.

# ఏసీబికి ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

కేసులను హైకోర్టు రద్దు చేసింది. సాధారణ పోలీస్‌స్టేషన్ల తరహాలోనే ఏసీబీకి కూడా ప్రత్యేకంగా పోలీసు స్టేషన్లు ఉంటాయి. అయితే, వాటిని ప్రభుత్వం ఎసిబి పోలీస్‌స్టేషన్లుగా గుర్తిస్తూ నోటిఫై చేయాలి. అలా నోటిఫై చేసిన స్టేషన్లలోనే ఎసిబి అధికారులు కేసులు రిజిస్టర్ చేయాల్సి ఉంటుంది. అయితే, రాష్ట్రంలో ఎసిబి అధికారులు దానికి భిన్నంగా వ్యవహరించారు. సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సిఐయు)లో కేసులు నమోదు చేశారు. అయితే, ఇది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న విశాఖపట్నంకు చెందిన మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ దాయం రంగారెడ్డితో పాటు మరో 14 మంది హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం పిటిషనర్ల వాదనతో ఏకీభవించింది. మొత్తం 15 కేసులను కొట్టివేసింది. సాంకేతిక కారణాలతో అవినీతి కేసులను కొట్టివేయవద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎన్ హరినాథ్ తీర్పు వెలువవరించారు. కేసులు నమోదు అయ్యేనాటికి విజయవాడలోని సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ ఆఫీసును నోటిఫై చేయలేదన్న విషయాన్ని కోర్టు గుర్తు చేసింది. కాబట్టి అక్కడ నమోదు చేసిన ఎఫ్ఐర్‌లకు చట్టబద్ధత ఉండదని తేల్చి చెప్పింది. ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది.

# కూల్చివేతలతో గత ప్రభుత్వం మొదలైంది..

(మొదటిపేజీ తరువాయి)

**అమరావతి-సూర్య వాస్తవం, ఆగస్టు 2:** గత ప్రభుత్వం కూల్చివేతలతో ప్రారంభమైతే, కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి కొత్త రహదారులను నిర్మిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఒక దేశ ప్రగతికి రోడ్లు, రవాణా మార్గాలే చిహ్నాలని ఆయన అన్నారు. రూ. 5 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, ఏపీలో రూ. 5 వేల కోట్లతో 29 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులను చేపట్టిందని అన్నారు. ప్రస్తుతం హైవేల నిర్మాణ వేగం మూడు రెట్లు పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అడవితల్లి బాట పేరుతో గిరిజన ప్రాంతాల్లోనూ రోడ్లను నిర్మిస్తున్నారని తెలిపారు. 78 ఏళ్లుగా రోడ్లు లేని గిరిజన ప్రాంతాలకు ఇప్పుడు రోడ్లు వేస్తున్నట్లు చెప్పారు. డోలీ మోతలు లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంబిగించాయని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి మెరుగైన రోడ్లపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.

# సంపాదకీయం

## బయటపడుతున్న అమెరికా అసలు రూపం



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడు చూస్తుంటే అమెరికా అగ్రరాజ్య హోదాకు ఆశలు వదిలేసుకోక తప్పదా అనిపిస్తున్నది. ఆయన వలసదారుల కబంధ హస్తాల నుంచి అమెరికాను విముక్తి చేస్తానంటూ ఎడాపెడా జారీ చేస్తున్న ఉత్తర్వులు, ఎగ్జిక్యుటివ్ ఆర్డర్లు ప్రపంచ దేశాలలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జన్మతహ పౌరసత్వం విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం కానీ, హెచ్1బి వీసాల విషయంలో అమలు చేస్తున్న ఆంక్షలు కానీ, ఇంకెంత మాత్రం ఇతర దేశాల నుంచి డాలర్ డ్రీమ్స్ తో అమెరికాకు వద్దామనుకునే వాళ్లను ఒకటికి పది సార్లు ఆలోచించేలా చేస్తున్నదనడంలో సందేహం లేదు. ఇక తాజాగా ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా పౌరులు ఆదాయపన్ను చెల్లించనవసరం లేదనీ, వారి ఆదాయపన్ను రద్దు చేస్తున్నాననీ ప్రకటించారు. అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక లోటును భర్తీ చేయడానికి ఆయన ఎంచుకున్న మార్గమే.. ఇతర దేశాలు అనివార్యంగా అమెరికాకు దూరం జరగక తప్పని పరిస్థితిలోకి వాటిని నెట్టేస్తున్నది. ఇంతకీ ఆ అమెరికన్లకు ఆదాయపన్ను రద్దు చేసి.. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు ట్రంప్ తీసుకున్న నిర్ణయమేంటంటే ఇతర దేశాలపై భారీగా సుంకం వసూలు చేయాలని. అమెరిభారత్‌పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దాయాది దేశం పాకిస్థాన్‌తో మాత్రం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

ఇందులో భాగంగా పాక్‌లో భారీ చమురు నిక్షేపాల వెలికితీతలో అమెరికా సాయపడుతుందని తెలిపారు. భారత నుంచి చేసుకునే దిగుమతులపై 25శాతం సుంకం ప్రకటిస్తూ డెడ్? ఎకానమీగా అభివర్ణించారు ట్రంప్?. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తాను లెక్కచేయబోనని అంటూనే మన దాయాదితో ఒప్పందంచేసుకున్నారు. ఈ క్రమంలో అసలు పాక్?తో డీల్ వెనుక అమెరికా వ్యూహం ఏంటి? చైనా, భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలపై ఈ ఒప్పందం ప్రభావం ఉంటుందా? అసలు పాక్?లో ఉన్న ఆయిల్ నిల్వలు ఎంత? ఈ డీల్?తో భారత్ నష్టపోతుందపాకిస్థాన్?తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్న తర్వాత ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో భారత్?కు పాక్ చమురు విక్రయించొచ్చని అన్నారు. అయితే పాక్ గురించి ట్రంప్ ఎంత గొప్పగా మాట్లాడినా వాస్తవ పరిస్థితులు వేరేలా ఉన్నాయి. పాకిస్థాన్ వద్ద అంతగా చమురు నిల్వలు లేవు. యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఈఐఏ), వరల్డ్ మీటర్ డేటా ప్రకారం 2016 నాటికి పాకిస్థాన్ వద్ద 353.5 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. చమురు నిల్వలు ఎక్కువ కలిగి ఉన్న దేశాల్లో పాక్?ది 52వ స్థానం. ప్రపంచంలోని మొత్తం నిల్వలలో కేవలం 0.021శాతం చమురునే దాయాది దేశం కలిగి ఉంది.ప్రస్తుతం పాక్?కు రోజుకు దాదాపు 5,56,000 బ్యారెళ్ల చమురు అవసరం. అయితే పాకిస్థాన్ రోజువారీ చమురు ఉత్పత్తి దాదాపు 88,000 బ్యారెళ్లు. ఇది జాతీయ వినియోగం కంటే చాలా తక్కువ. దీంతో దాదాపు 85శాతం చమురును పాక్ దిగుమతి చేసుకుంటోంది. అయితే పాక్?లోని సింధూ బేసిన్‌లో ఇటీవలే భౌగోళిక సర్వే జరిగింది. అక్కడి నీటి అడుగున చమురు, గ్యాస్ నిల్వలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అక్కడి చమురు వెలికితీస్తే వెనిజులా, సౌదీ అరేబియా, ఇరాన్ తర్వాత ప్రపంచంలోని ఎక్కువ చమురు నిల్వలు ఉన్న దేశంగా పాక్ ఉండొచ్చని సమాచారం. అందుకే ట్రంప్ దాయాది దేశంతో డీల్ కుదుర్చుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.యూఎస్- పాక్ ఒప్పందం కుదరడానికి బీజం ఈ ఏడాది జూన్?లోనే పడింది. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్?ను ట్రంప్ విందుకు ఆహ్వానించారు. అలాగే 2025 జులై 26న పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోను కలిశారు. దీంతో నెల రోజుల క్రితమే యూఎస్- పాక్ ట్రేడ్ డీల్?కు బీజం పడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే పాకిస్థాన్?తో ఈ చమురు ఒప్పందాన్ని ట్రంప్ కుదుర్చుకోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఎందుకంటే ట్రంప్ ఏదైనా దేశంతో అంత ఈజీగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోరు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయం ఆ దేశ ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందని వాదనలు వినిపిస్తున్నాయి. ప్రాంతీయ, భౌగోళిక రాజకీయాల్లో అనేక లక్ష్యాలను చేధించే వ్యూహం అని చెబుతున్నారు. యూఎస్- పాకిస్థాన్ కలిసి పాక్ లోని విస్తారమైన చమురు నిల్వలను బయటకు తీస్తాయని ట్రంప్ ప్రకటించారు. పాక్?తో వాణిజ్యం ద్వారా ఆ దేశ చమురును కొల్లగొట్టేందుకు ఆయన ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. చమురును వెలికితీసే ప్రాజెక్ట్ అమెరికన్ కంపెనీని అప్పగించనున్నారు.

పాకిస్థాన్ పరిమిత సాంకేతిక, ఆర్థిక సామర్థ్యం కారణంగా చమురును వెలికితీయలేకపోతోంది. అటువంటి పరిస్థితిలో పాక్?కు సహాయం చేసేందుకు అమెరికా ముందుకొచ్చింది. ప్రస్తుతం పాక్ 85 చమురు, 29 శాతం గ్యాస్?ను తమ అవసరాల కోసం దిగుమతి చేసుకుంటోంది. అందుకే అమెరికా సాయంలో తమ దేశంలోని చమురు నిల్వలను వెలికితీయాలని యోచిస్తోంది. పాకిస్థాన్?లోని విస్తారమైన వనరులను (6-8 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు) విలువైనవిగా అమెరికా అంచనా వేసింది. ఇది ప్రపంచ ఇంధన మార్కెట్‌లో అమెరికా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఉక్రెయిన్?లోని ఖనిజాలను ఆక్రమించిన తర్వాత, అమెరికా తర్వాత పాకిస్థాన్ అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమెరికా మొదటి నుంచి ప్రపంచ ఖనిజ, ఇంధన వనరులపై నియంత్రణను కోరుకుంటున్న విషయం తెలిసిందే.చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపీఈసీ) కింద పాక్?లో డ్రాగన్ 65 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టింది. గ్వాదర్?లోని చమురు శుద్ధి కర్మాగారాలు, గ్యాస్ పైప్ లైన్లలోనూ చైనా ఇన్వెస్ట్ చేసింది. దీంతో పాకిస్థాన్ చైనాకు వ్యూహాత్మక భాగస్వామిగా మారింది. చైనా నుంచి జేఎఫ్-17 యుద్ధ విమానాలు, నావికాదళ నౌకలు, ఇతర ఆయుధాలను పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తోంది. పాక్?తో అమెరికా ఎంత స్నేహం చేసినా చైనాలా కుదరట్లేదు. దీంతో చమురు ఒప్పందం ద్వారా పాకిస్థాన్?ను పూర్తిగా చైనా శిబిరంలోకి వెళ్లకుండా నిరోధించాలని ట్రంప్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పాకిస్థాన్?ను ఈ ఒప్పందం ద్వారా తమ ఆధీనంలో ఉంచుకోవాలని అమెరికా భావిస్తున్నట్లు తెలుస్తోంది.డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి 'అమెరికా ఫస్ట్'అనే విధానానికి కట్టుబడి ఉన్నారు. భారత్?పై సుంకాలు, పాకిస్థాన్?తో చమురు ఒప్పందం ద్వారా ఆయన పలు లక్ష్యాలను పెట్టుకున్నారు. కానీ ప్రతీ సందర్భంలోనూ తమ దేశ ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తున్నారు. ఆయన పాకిస్థాన్?తో చేస్తున్న స్నేహం అమెరికా జాతి ప్రయోజనాల కోసమేనని వాదనలు ఉన్నాయి.

---

లిక్కర్ లింక్స్

# విజయవాడ టూ దుబాయ్..,వయా ముంబై

**విజయవాడ - సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌ను దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం దుబాయ్, ముంబైలకూ వెళ్లినట్లుగా తెలుస్తోంది. దుబాయ్‌లో లిక్కర్ స్కామ్ నిందితులు షెల్టర్ తీసుకున్నారు. అదే సమయంలో అక్కడికి పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ చేసినట్లుగా గుర్తించారు. వాటి ఆధారాలతో పాటు అక్కడ నిందితులు ఏం చేస్తున్నారో పూర్తి సమాచారం తెలుసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో షెల్ కంపెనీల ద్వారా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా గుర్తించారు. ఆ షెల్ కంపెనీల ఆచూకీ, డైరక్టర్ల వివరాలు.. వాటి గురించి పూర్తి సమాచారం సేకరించేందుకు ఓ టీం ముంబై వెళ్లింది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో మొత్తం నగదు చెలామణి గుట్టును సిట్ టీములు బయటకు లాగుతున్నాయి. మరో వైపు దర్యాప్తు కీలక దశకు చేరుకోవడంతో.. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు..సిట్ దర్యాప్తు బృందం పురోగతిని వివరించింది. తాజాగా బయటపడిన ఆధారాలు.. ఇంకా సోదాలు చేయాల్సిన ప్రాంతాలతో పాటు..మరో పది రోజుల్లో దాఖలు చేయాల్సిన అదనపు చార్జిషీటు గురించి కూడా చర్చించినట్లుగా తెలుస్తోంది. మరో నలుగురు పాత్ర బయటపడిందని.. వారిపై పక్కా ఆధారాలు ఉన్నాయని వారిని ఈ స్కామ్‌లో బలంగా చూపిస్తూ అదనపు చార్జిషీటు దాఖలుచేయాల్సిన అంశంపై చర్చించారు. ఈ అంశంలో ఎలాంటి చిన్న ఆధారాన్ని వదిలి పెట్టకుండా దర్యాప్తు చేయాలని.. సూత్రధారుల్ని కూడా అరెస్టు చేయాలని భావిస్తున్నారు. మరో పది రోజుల్లో దాఖలు చేయబోతున్న అదనపు చార్జిషీట్ లో ఉండబోయే నలుగురు కీలక వ్యక్తులు ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేరు ఎక్కువగా ప్రచారంలోకి వస్తోంది. కారణం ఏదైనా లిక్కర్ స్కామ్ పై ఆయన ఎక్కువగా మాట్లాడటం లేదు. చాలా మంది వైసీపీ నేతలు జైలుకెళ్తున్నారు. వారిని జగన్ వెళ్లి పరామర్శిస్తున్నారు కానీ లిక్కర్ కేసులో అరెస్టు అయిన వారిని మాత్రం పరామర్శించేందుకు వెళ్లడం లేదు. తనకు అత్యంత సన్నిహితులు అయిన మిథున్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి లాంటి వాళు అరెస్టు అయినా వారిని పరామర్శించేందుకు జగన్ వెళ్లకపోవడం అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ లిక్కర్ కేసులో తన పేరు కూడా వినిపిస్తూండటం వల్లనే జగన్ వెళ్లడం లేదని చెబుతున్నారు. జగన్ అరెస్టు ప్రచారం కారమంగా ఇప్పటికే తన లీగల్ టీమ్ ను అప్రమత్తం చేసినట్లుగా తెలుస్తోంది. చార్జిషీటులో ఇప్పటికే తనపేరు ప్రస్తావించారు. కానీ ఇంకా నిందితుడిగా చేర్చలేదు. ఇలా నిందితుడిగా చేర్చిన వెంటనే ముందస్తు బెయిల్ పిటిషన్లు.. క్వాష్ పిటిషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లుగా చెబుతున్నారు. జగన్ ను నిందితుడిగా చేర్చినా అరెస్టు చేసే అవకాశాలు ఉండవు. ఇతర నిందితులకు.. అన్ని రకాల న్యాయపరమైన అవకాశాలు కల్పించినట్లే జగన్ కూడా సుప్రీంకోర్టు వరకూ వెళ్లే అవకాశాలు కల్పించిన తర్వాతనే అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. మొత్తంగా వచ్చే పది రోజుల్లో.. లిక్కర్ స్కామ్‌లో సంచలన పరిణామాలు ఉండబోతున్నాయని ఏపీలో గట్టిగా ప్రచారం జరుగుతోంది.

### కసిరెడ్డి కంటతడి

పీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి కోర్టులో సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ఫాం హౌస్ లో దొరికిన నగదుకు తనకు సంబంధం లేదని, కావాలని తనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వెంటనే న్యాయస్థానం ఆ దొరికిన కరెన్సీ నోట్ల నెంబర్లను నోట్ చేయాలని కూడా రాజ్ కేసిరెడ్డి చెప్పారు. విజయవాడ న్యాయమూర్తి ఎదుట రాజ్ కేసిరెడ్డి కంటతడి పెట్టుకన్నారు. తనది కాని డబ్బును తనదేనంటూ సిట్ అధికారులు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనకు సంబంధం లేకపోయినా తనకు అంటగట్టే ప్రయత్నం చేస్తూ తనకు బెయిల్ రాకుండా చేసేందుకు సిట్ అధికారులు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఈ రకమైన ఆరోపణలకు దిగుతున్నారని కూడా రాజ్ కేసిరెడ్డి న్యాయమూర్తికి విన్నవించుకున్నారు. దీంతో న్యాయమూర్తి వెంటనే ఆ నోట్లకు సంబంధించి వీడియోలు, ఫొటోలు తీయాలని సిట్ అధికారులను ఆదేశించారు.

---

# ఉత్తరాంధ్రకు వెలుగులు

**విశాఖపట్టణం - సూర్య వాస్తవం**



ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ విమానాశ్ర యానికి ముహూర్తం ఖరారయింది. 2026లోనే ఈ విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. కేంద్ర పౌర విమాన యాన శాఖమంత్రిగా ఇదే ప్రాంతానికి చెందిన యువ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఉండటంతో ఇక ఈ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయడానికి అధికారులు రేయింబవళ్లు కష్టపడుతున్నారు. మంత్రి ఇలాకాలో అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తి చేసి వీలయితే ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రారంభించాలన్న ఆలోచనలో ఉన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. అయితే విశాఖపట్నం ఎయిర్ పోర్టు కు ప్రత్యామ్నాయంగా ఈ భోగాపురం విమా నాశ్రయం రూపుదిద్దుకోవడం, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా మారడంతో విమానల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశ ముంది. ఇతరదేశాలకు వెళ్లాలంటే ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరుకు వచ్చివెళ్లాల్సిఉంది. కానీ ఇకపై ఈ విమానాశ్రయం నుంచి రద్దీని బట్టి నేరుగా ఇతరదేశాలకు విమానాలను ప్రయివేటు సంస్థలు నడిపే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు. దీనివల్ల సమయం తగ్గడంతో పాటు ప్రయాణ ఖర్చు కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఇక భోగాపురం విమానాశ్రయం పనులు వేగంగా పూర్తి కావస్తుండటంతో ఆచుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి... అక్కడ భూములు కొనుగోలు చేయలేని పరిస్థితి. అనేక రియల్ ఎస్టేట్ సంస్థలు వెలిశాయి. వెంచర్లు వేయడంతో చకచక అమ్ముడుపోయాయి. దీంతో పాటు తే భోగాపురం విమానాశ్రయం రాకతో చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందుతన్నాయి. ఏపీ స్కూబా డైవింగ్ సంస్థకు చింతపల్లి తీరంలో టూరిజం కాటేజీలను కేటాయించారు. ఈ మేరకు కాటేజీల పునర్నిర్మాణం జరుగు తోంది. నాలుగున్నర ఎకరాల్లో దీనిని చేపట్టారు. ఏపీ ప్రభుత్వం పర్యాటక శాఖకు 80 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ 80 ఎకరాల భూమిలో.. ఒబెరాయ్ సంస్థకు 40 ఎకరాలు.. మై కేర్ సంస్థకు 40 ఎకరాలు చొప్పున ఇచ్చారు. వీటికి తోడుగా ఫైవ్ స్టార్ హోటల్స్ కూడా రానున్నాయి. భోగాపురం, భీమిలి మండలాల్లో ఏర్పాటు అవుతున్నాయి. జీఎంఆర్ సంస్థ 500 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ఆనుకుని ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించనుంది.వంద కోట్ల రూపాయలతో ఓ ప్రైవేట్ బీచ్ ఫ్రంట్ రిసార్ట్ నిర్మాణం కూడా మొదలైంది. దాదాపుగా రూ.150 కోట్లతో ఎయిర్‌పోర్ట్ దగ్గర కన్వెన్షన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. ఇప్పటికే తాజ్ హోటల్‌ను భీమిలి మండలంలో నిర్మించాలని నిర్ణయించడంతో ఇక ఇక్కడ అభివద్ధిని ఆపడంఎవరి తరమూ కాదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఒకవైపు 16వ జాతీయ రహదారి ఉండటం, మరోవైపు అందమైన, అందర్ని ఆకట్టుకునే సముద్రతీరం కూడా ఉండటంతో అదనపు ఆకర్షణగా మారనుంది. వీఎంఆర్‌డీఏతో పాటు ప్రభుత్వ శాఖలు ప్రయాణికులు సులువుగా చేరుకోవడానికి వీలుగా పదిహేను లింక్ రోడ్లు కూడా నిర్మించనున్నారు. విశాఖపట్నం తీర రోడ్డును కూడా ఆరు వరుసలుగా విస్తరించాలని భావిస్తున్నారు.దీంతో పాటు భోగాపురం విమానాశ్రయం దగ్గర వంద ఎకరాల్లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది ప్రభుత్వం. భోగాపురంతో పాటుగా ఆనందపురం, భీమిలి, పూసపాటిరేగ, తగరపువలస వంటి ప్రాంతాల్లో టౌన్‌షిప్‌ల నిర్మాణానికి రియల్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందదనడంలో అతిశయోక్తి లేదు.

---

# భారీగా పెరిగిన జీఎస్టీ

సౌత్‌లో ఏపీ ఫస్ట్

**ముంబై - సూర్య వాస్తవం**




ఆంధ్రప్రదేశ్‌లో జులై నెలలో జీఎస్టీ వసూళు పెరిగాయి.. ఈ ఏడాది జులైలో రాష్ట్రం జీఎస్టీ రాబడిలో రికార్డు సృష్టించింది. గతంలో ఎన్నడూ లేనంతగా జీఎస్టీ వసూలు చేసింది. స్థూలంగా చూసినా, నికరంగా లెక్కించినా ఇదే అత్యధికం అని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నికర ఊూ వసూళ్లు జులై నెలలో రూ.2,930 కోట్లు దాటగా, రూ.3,803 కోట్ల స్థూల వసూళ్లు నమోదయ్యాయి.ఇది గత ఏడాది కంటే 12.12 శాతం ఎక్కువ.. అలాగే 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఇదే అత్యధిక వసూలు. ఏప్రిల్ నుంచి జులై వరకు జీఎస్టీ పెరుగుతూ వస్తోంది.. వసూళ్ల పెరుగుదలలో ఆంధ్రప్రదేశ్ దక్షిణాదిలో మొదటి స్థానంలో, దేశంలో మూడవ స్థానంలో ఉంది. ఎస్‌జీఎస్టీ వసూళ్లు కూడా 14.47శాతం వృద్ధి చెందాయి. ఇది గతేడాది జులై కంటే 10.69 శాతం ఎక్కువ. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్టీ వసూళ్లు తగ్గిపోయాయి.. చంద్రబాబు సమీక్షలు కూ?డా నిర్వహించారు. గత రెండు నెలలుగా జీఎస్టీ వసూళ్లు పెరిగాయి.. చంద్రబాబు అనుకున్నది సాధించారు.ఈ ఏడాది జులైలో జీఎస్టీ వసూళ్లు బాగా పెరిగాయి.. 2024 జులైతో పోలిస్తే 12.12శాతం ఎక్కువ వసూళు వచ్చాయి. జీఎస్టీ మొత్తం వసూళ్లలో 14శాతం వృద్ధి కనిపించింది. వస్తువులు, సేవలు ఎక్కువగా కొనడం వల్ల, పన్నుల శాఖ బాగా చూసుకోవడం వల్ల ఇది సాధ్యమైందని అధికారులు చెబుతున్నారు. గత జులైతో పోలిస్తే ఈ జులైలో ఎస్‌జీఎస్‌టీ వసూళ్లు రూ.1,226 కోట్లు ఎక్కువ వచ్చాయి. ఇది 14.47శాతం పెరుగుదల. వాణిజ్య పన్నుల శాఖ ఈ ఫలితాలను విశ్లేషిస్తోంది. రాష్ట్రానికి ఐజీఎస్‌టీ సర్దుబాటు తర్వాత రూ.1,704 కోట్లు వచ్చాయి. గతేడాది జులైతో పోలిస్తే ఇది 10.69శాతం ఎక్కువ. అంటే, పన్నుల ద్వారా రాష్ట్రానికి ఆదాయం బాగా పెరిగిందని చెప్పవచ్చు.పన్ను ఎగవేతలను అరికట్టడం, ఐజీఎస్‌టీ సర్దుబాట్లు మెరుగుపరచడం, పెట్రో లియం ఉత్పత్తులపై రాబడి పెరగడం వల్ల ఇది సాధ్యమైందని వాణిజ్య పన్నుల శాఖ తెలిపింది. పన్నులు ఎగ్గొట్టకుండా నిఘా పెంచడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు అన్నారు. ఐజీఎస్‌టీ సర్దుబాట్లను సరిచేయడం, పెట్రోలియం ఉత్పత్తులపై రాబడి పెరగడం కూడా కలిసొచ్చాయని వివరించారు. వృత్తి పన్నులో 55% వసూళ్లు సాధించామని ఆయన తెలిపారు.

# గుత్తిలో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ'



**గుత్తి - సూర్య వాస్తవం, ఆగస్టు 2 :** గుత్తి పట్టణంలో ప్రజావైద్యా శాల వద్ద ఉన్న కెఎం ఫంక్షన్ హాల్‌లో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో,బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ నిర్వహించారు. వైఎస్సార్సీపీ గుత్తి టౌన్ అండ్ మండల స్థాయి సమావేశానికి గుంతకల్ నియోజ కవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమ న్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందియ ముఖ్య అతిథిగా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి, గుత్తి టౌన్ అండ్ మండల కన్వీనర్లు కప్పల బండ మధుసూదన్ రెడ్డి అండ్ గంగ రాజు మున్సిపల్ ఛైర్మన్ వన్నూర్ బి,ఎంపీపీ గాండ్లపా టి విశాలాక్షి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వరలక్ష్మీ యాదవ్,వైస్ ఎంపీపీ నాగేశ్వరి, మాజీ జడ్పీటీసీ ప్రవీణ్ కుమార్ యాదవ్, కోనా మురళీధర్ రెడ్డి మైనార్టీ రాష్ట్ర నాయకుడు మైన్ ద్దీన్ గుత్తి టౌన్ మండల మాజీ క న్వీనర్లు హుసేన్ పిరా, గోవర్ధన్ రె డ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గురుప్ర సాద్ యాదవ్, సుభాష్ రెడ్డి, సీవీ రంగారెడ్డి,డాక్టర్ శాంతి ప్రియ బె డల వెంకట్రాముడులు హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో గుత్తి టౌన్,మం డల ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళ నాయకురాలు యూత్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏడా దిగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి గుత్తి పట్టణ, మండలాలకు చేసిన మంచిని వివరిస్తూ నాయకులు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పోస్టర్లు ఆవిష్కరణ వై.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు143 హామీలు ఇచ్చారు. ఏడా ది గడిచినా హామీలను అమలు చేయలేదు.ఏఎండకు ఆగొడుగు పట్టేరకం.ప్రజలను మోసం చేయ డంలో చంద్రబాబు దిట్ట ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రజలు మోసపోతూనే ఉన్నారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది కాలంలో ఒ క్క హామీని అమలు చేయలేదు సంవత్సర కాలంలో ఈ ప్రభుత్వం ప్రజలకు రూ.81 వేల కోట్లు బాకీ పడింది.ప్రజల పక్షాన వైసీపీ పో రాటం చేయడం వల్ల తల్లికి వం దనం పథకాన్ని అరకొరగా అం దించారు.ఇంకా లక్షలాది మందికి పథకం అందలేదు.2024-25 సంవత్సరంలో తల్లికి వందనంను ఎగ్గొట్టారు. రైతుకు ఆర్థిక సాయం అందించాలని కోరితే 'మోదీ ఇస్తేనే' నేను ఇస్తానని అంటున్నా డు.నిరుద్యోగులకు రూ.3 వేలుని రుద్యోగ భృతి అందలేదు.18 ఏ ళ్లు నిండిన మహిళలకు ప్రతి నె లా రూ.1500 ఇస్తామని ఇవ్వ లేదు.భవిష్యత్‌లో వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీలో కార్యకర్తే రాజు వాళ్లు చెప్పిందే జరుగుతుంది.ఇది జగ న్ మాట ఎమ్మెల్యే ఎన్నికలకు ఇంకా నాలుగేళ్లు ఉన్నాయి. గతం లో ఎన్నికలకు ఏడాది ముందు మాత్రమే టీడీపీ నాయకులు బ యటకు వచ్చారు.కానీ మనం ప్ర జల తరఫున ఇప్పటికే ఎన్నో కా ర్యక్రమాలు చేశాం.రాజకీయ పార్టీ గానీ,రాజకీయ నాయకులు,కార్య కర్తలు గానీ అధికారం కోసం మా త్రమేకాదు. సమాజ అభ్యున్నతి కోసం పని చేయాలి. అన్ని వర్గాల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి లక్ష్యం గా మనం ఉండాలి.వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఏటా రూ.17500 ఇచ్చాం.గత ఎన్నికల సమయంలో 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రూ.4వేలు పింఛన్ ఇస్తామని చె ప్పినా చంద్రబాబు ఇవ్వలేదు. గ్రామ స్థాయిలోని ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రజా ప్రతిని ధులు రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కా ర్యక్రమంలో పాల్గొనాలి. క్యూఆర్ కోడ్‌తో ప్రజలను చైతన్యవంతు ల్ని చేయాలి.ఏడాదిలోనే కూట మి ప్రభుత్వం రూ.1.81 లక్షల కో ట్లు అప్పు చేసింది.ఆ డబ్బులు ఎక్కడకు వెళ్లాయని గతంలో వైఎస్ జగన్ నవరత్నాలతో పా టు అనేక సంక్షేమ పథకాలు అం దించారు.ప్రతి పైసా ప్రజలకు పా రదర్శ కంగా చేరింది.కూటమి ప్ర భుత్వం రైతులతో చెలగాటం ఆ డుతోంది. గత ఏడాదికి సంబం ధించి ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరె న్స్ ఇవ్వలేదు.పంటల బీమా ప్రీమియం 60 శాత మంది రైతులు కట్టలేదు. జగన్ హయాంలో ప్రభు త్వమే ఉచిత బీమా అందించింది. ప్రజల కోసం ఎంతవరకైనా పోరా డదాం.మనలో అభిప్రాయ భేదా లు ఉంటే పక్కన పెట్టండి.ఫిబ్రవ రిలో స్థానిక సంస్థల ఎన్నికలు వ స్తున్నాయి.ఇక ఆరు నెలలు మా త్రమే ఉంది. అందుకే వైసీపీ నా యకులు,కార్యకర్తలను భయ భ్రాంతులకు గురి చేయాలని టీడీపీ కుట్ర చేస్తోంది. వాటిని గట్టిగా ఎదుర్కొందాం. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా మేం ముందుంటాం అన్నారు.



## సబ్ స్టేషన్ పనులు వేగంగా జరగాలి

### - టీడీపీ ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి

**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** ప్రజలు రైతులు అవసరాల కోసం కొత్త విద్యుత్ సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేస్తున్నామని రాప్తాడు టిడిపి ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి పేర్కొన్నారు. రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి పరిధిలోని కార్బన్ సిటీలో నూతనంగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్ పనులను పరిశీలించారు. ఈ సంధర్భంగా టిడిపి మురళి మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో లైన్ మాన్‌లు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అధికార పార్టీ నాయకులు కావచ్చు లేదా ఇతరులు కావచ్చు ట్రాన్స్ఫార్మర్ సమస్య లైన్ సమస్య ఉందని చెప్పిన వెంటనే సబ్ స్టేషన్ లో ఎల్.సి తీసుకున్న తర్వాతనే పనులు చేయాలని సూచించారు.అలాగే నూతన సబ్ స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 149వ జయంతి



**గుత్తి - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** గుత్తి పట్టణంలోని రాష్ట్ర ప్ర భుత్వ పెన్షనర్ల భవనంలో శనివారం ఉదయం జాతీయ రూపకర్త పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్ర పటానికి అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయి బాబు పూల మాల వేసి నివాళు లర్పించారు 1 907లొ నేపారిష్ నగరంలో మే డం కామ జాతీయ పతాకం రూ పొందించి ఎగుర వేశారు.1917లో హెూమ్ రూల్ ఉద్యమంలో ఈ ప తాకం రెపరెపలాడింది జాతీయో ద్యమంలోకాకుండా ,విద్య,శాస్త్రీయ రంగాలలోను దేశానికి సేవ లందించిన పింగళి బహు ముఖ సేవలను,దేశభక్తిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నామని అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామ్ మోహన్ అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయి బాబు, షైక్షా వళి, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారా యణ శెట్టి, లక్ష్మి నారాయణ రెడ్డి, శామ్యూల్, దేవ దాస్ మొదలగు వారు పాల్గొన్నా రు.



## రైతు సంక్షేమంలో కూటమి ప్రభుత్వం

### - ఆంధ్రప్రదేశ్ సీడ్స్ డెవలప్మెంట్, కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి

**డోన్ -సూర్య వాస్తవం, ఆగస్టు 2:** అన్నదాత సుఖీభవ - పి.యం కిసాన్ పథకం 2025-26 మొదటి విడతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచే విడుదల సందర్భంగా అధిష్టానం ఆదేశాల మేరకు బద్వేల్‌లో ఎస్‌బివిఆర్ డిగ్రి కాలేజీ నందు నిర్వహించిన అన్నదాత సుఖీభవ-పి.యం కిసాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ టిడిపి ఇంఛార్జ్ రితేష్ రెడ్డి, బిజెపి నాయ కులు బొజ్జ రోషన్న, కడప కెడిసిసి చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి, అగ్రికల్చర్ అధికా రులు, ఆర్డీవో, రైతులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం ప్రయాణం

### - రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద రెడ్డి



**రాయచోటి-సూర్య వాస్తవం, ఆగస్టు 2 :** కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన 'మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం' హామీ ఈ ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో అమలు కాబోతోందని రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం ఒక పర్సనల్‌లో పేర్కొన్నారు. ఈ పథకానికి 'స్త్రీశక్తి' అని పేరు పెట్టారు. ఇందు కోసం మహిళలకు జారీ చేసే 'జీరో ఫేర్ టికెట్' పై 'స్త్రీశక్తి' అని ముద్రించి ఉంటుందని తెలిపారు. ఛార్జీ ఎంత? ప్రభుత్వ రాయితీ ఎంత అనే వివరాలు కూడా ఉంటాయి. ఇందుకు అనుగుణంగా ఆర్టీసీ సిబ్బంది వినియోగించే టిమ్స్ యంత్రాలు, యూటీఎస్ సాఫ్ట్ వేర్ లో మార్పులు కూడా చేసేవారిని కూడా తెలిపారు. జీరో ఫేర్ టికెట్లు జారీ చేయడంపై అన్ని బస్ డిపోల్లో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి శిక్షణ మొదలైందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గంజాయి చాక్లెట్లు పట్టివేత....!

### - ఒడిస్సా నుండి బెంగళూరుకు అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** అనంతపురం మూడవ పట్టణ పోలీసులు, ఈగల్ సెల్, జి ఆర్ పి, రైల్వే పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఒడిస్సా నుండి బెంగళూరుకు అక్రమంగా తీసుకెళ్తున్న 219 గంజాయి చాక్లెట్లు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శనివారం నాడు ఉదయం గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు అనంతపురం జిల్లాలో ప్రత్యేక గంజాయి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఈగల్ సెల్, అనంతపురం 3 వ పట్టణ పోలీస్, జి ఆర్ పి, రైల్వే పోలీసులు బృందాలు సంయుక్తంగా పాల్గొన్నారు.ఈ తనిఖీలు అనంతపురం నుండి ధర్మవరం వెళ్ళే 18463 నెంబర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు (ఆరంభ సమయం ఉదయం 6:20 గంటలకి) లో చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఒడిషాకు చెందిన సాల్మన్ అనే ప్రయాణికుడి వద్ద గంజాయి పదార్థం కలిగిన 219 చాక్లెట్లు పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తి, గంజాయి పదార్థం కలిగిన చాక్లెట్లు రైల్వే పోలీసులకు అప్పగించ బడినవి. ప్రస్తుతం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు జరుపుతున్నారు.గంజాయి వంటివి మానసిక ఆరోగ్యానికి హానికరమైనవిగా ఉండటంతో, వాటి వినియోగాన్ని, రవాణాను నిరోధించేందుకు ఈగిల్ సెల్ నిరంతరం చర్యలు తీసుకుంటోంది. ప్రజలు కూడా ఇలాంటి నేరాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

## రేపు శ్రీ వైష్ణవి ఆస్పత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరం

### - ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె. శ్రీరాఘవ



**డోన్ - సూర్య వాస్తవం, ఆగష్టు 02 :** డోన్ పట్టణంలోని నేషనల్ హైవే కంబాలపాడు సర్కిల్లో గల శ్రీ వైష్ణవి హాస్పిటల్ లో ప్రతి నెల మొదటి సోమవారం నిర్వహిస్తున్న ఉచిత గుండె వైద్య శిబిరంలో భాగంగా రేపు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైష్ణవి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కె.శ్రీరాఘవ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనతి కాలంలోనే తమ శ్రీ వైష్ణవి హాస్పిటల్ డోన్ నియోజకవర్గ ప్రజల అభిమానం చూరగొన్నదని, కావున ప్రతి నెల మొదటి సోమవారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో దాదాపు 2 వేల రూపాయల విలువగల 2డి ఏకో, ఈసీజీ, తదితర వైద్యపరీక్షలు ఉచితంగా చేస్తున్నామని కావున డోన్ నియోజకవర్గ ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని పేర్కొన్నారు. ఉచిత వైద్యశిబిరంలో వైద్య సేవలు పొందాలనుకునేవారు. ఫోన్ ద్వారా 08516 - 295555, 6309766163, 8919117236 నంబర్ల కి ఫోన్ చేసి తమ పేరు, ఊరు నమోదు చేసుకోవాలని డాక్టర్ హితేష్, డాక్టర్ హుస్సేన్, రజాక్ యాదవ్‌లు పత్రిక ముఖంగా తెలిపారు.

## గుత్తి కోటను సందర్శించిన విద్యార్థులు



**గుత్తి - సూర్య వాస్తవం, ఆగస్టు 2 :** గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీసాయి డిగ్రీ కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు రెడ్డి, సీఈవో శ్రీరాములు ఆధ్వర్యంలో దాదాపు 200 మంది విద్యార్థిని విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం గుత్తి కోటను సందర్శించడం జరిగినది.ముం దుగా స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నుండి గుత్తి కోట వరకు ర్యాలీ గా వెళ్లడం జరిగినది.గుత్తి కోట నం దు కోట గైడ్ రమేష్ మరియు బా బా విద్యార్థిని విద్యార్థులకు గుత్తి కోట చరిత్రను స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా వి ద్యార్థులు మాట్లాడుతూ గుత్తి కో టను మరింతగా అభివృద్ధి చేయాలని ఎన్నో విషయాలను తెలుసుకోవడం జరిగినదని గుత్తి కోటను సందర్శించడం ఆనందకరంగా ఉందని ఈ అవకాశం కల్పిం చినటువంటి కళాశాల యాజమా న్యం పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డికి ప్రిన్సిపాల్ కి, సీఈఓ కు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో ప్యాపిలి విద్యార్థికి సీటు



**ప్యాపిలి - సూర్య వాస్తవం, ఆగస్టు 2 :** ప్యాపిలి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదివిన షేక్ కౌసర్ 2024-25 సంవత్సరంలో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 565 మార్కులు సాధించింది. తల్లిదం డ్రులు పేద కుటుంబా నికి చెందిన వారు అయిన ప్పటికీ, షేక్ కౌసర్ ఎంతో కష్టపడి మంచి మార్కు లు తెచ్చుకుని ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. ఈ బాలిక శ్రమకు ఫలితంగా, మూడవ దశలో ఐఐఐటి కి జరిగిన ఇంటర్వ్యూ లో శ్రీకాకుళం క్యాం పస్‌లో ఐఐఐటీ సీటు పొం దింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరళాదేవి, ఉపాధ్యాయ సిబ్బంది ఆమెను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. బాలికల పాఠశాల నుండి మొత్తము ముగ్గురు విద్యార్థినులకు ఐఐఐటి లో సీట్ రావటం ఆనందం కలిగించిందని ప్యాపిలి మండల విద్యాధికారి తెలియజేశారు.

# అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ నిధులు విడుదల

**- కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

**- జిల్లాలో రూ.27.33 లక్షల నిధులు రైతుల ఖాతాలలో జమ**

**- కలెక్టర్ శ్రీధర్ చామకూరి**




**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 2 :** చిన్నమండెం మండలం సచివాలయం -1 నందు జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు విడుదల రైతుల సంక్షేమంలో.. మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్, ఏపీ మార్కఫెడ్ చైర్మన్లతో కలసి టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొని జిల్లాలోని రైతులకు 27.33 లక్షల రూపాయల ఖాతాల్లో జమ చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమంలో.. ఇది మన మంచి ప్రభుత్వమని తెలిపారు. కార్యక్రమంలో చిన్నమండెం మండల టిడిపి నాయకులు రైతు సోదరులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

# గోవిందు నాగయ్యని పరామర్శించిన సుగవాసి ప్రసాద్ బాబు





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** రాయచోటి సుండుపల్లె మార్గంలో రాచమల్లువారిపల్లె వద్ద శుక్ర వారం స్కూటర్ ప్రమాదంలో రాయవరం గ్రామం కావలిపల్లెకు చెందిన గోవిందు నాగయ్య గాయపడి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు శనివారం రోజు వెళ్లి ప్రమాద విషయాలు మరియు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని త్వరలోనే పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ధైర్యం చెప్పి పరామర్శించారు.

# లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పింఛన్ అందజేత



**ప్యాపిలి -సూర్య వాస్తవం, ఆగస్టు 2 :** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలం చంద్రపల్లి గ్రామంలో లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్‌ను చంద్రపల్లి గ్రామంలో 4 కొత్త విత్తతంతు పింఛన్లు మంజూరు చేపించి శనివారం రోజున వారికి రూ.4000లు పింఛన్ తీసుకున్న అక్క చెల్లెమ్మలు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.లక్ష్మీనారాయణ యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు కే.బి.దామోదర్ నాయుడు సందీప్ రామ్మోహన్ వెంకటరాముడు సుధాకరగౌడ్, సురేంద్ర టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువలు నిర్మించాలని ఎమ్మెల్సీకి వినతి



**కుప్పం - సూర్య వాస్తవం, ఆగస్టు 02:** కుప్పం పట్టణంలో మున్సిపల్ పరిధిలో 19వ వార్డు నందు మురుగు కాలువలు నిర్మించాలని అవార్డు కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ దామోదర్ (జిమ్ దాము) ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మురుగు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని కౌన్సిలర్ దాముకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత - సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలను

# రైతులు సద్వినియోగం చేసుకోండి

**- ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్**



**శ్రీ సత్యసాయి బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** కూటమి ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకాల ద్వారా విడుదల చేసిన రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కలెక్టర్ టి.ఎస్. చేతన్ అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా కనగానిపల్లి మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో శనివారం అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకాల మొదటి విడత పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ టి.ఎస్. చేతన్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ముఖ్య అతిథిగా హాజరై రైతులకు రుణాలను పంపిణీ చేశారు కార్యక్రమంలో వీరితో పాటు ధర్మవరం ఆర్డీవో మహేష్, మార్కెట్ యార్డు చైర్మన్ సుధాకర్, మండల కన్వీనర్ పోతులయ్య, మార్కెట్ డైరెక్టర్ ఏ. మంజునాథ్, సర్పంచ్ పరిమళ, ఎంపీటీసీ పల్లె భాస్కర్, క్లస్టర్ ఇంచార్జ్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సుఖంగా ఉంటే సమాజమంతా సుఖంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "అన్నదాత సుఖీభవ, "పీఎం కిసాన్" పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం లభిస్తున్నదని వివరించారు. ఇందులో రూ.14,000 రాష్ట్ర ప్రభుత్వం, రూ.6,000 కేంద్రం అందిస్తున్నాయని తెలిపారు.

రైతులు డ్రిప్ సాగు, ఉద్యాన పంటలవైపు దృష్టి సారించాలనీ, ఇవి ఆదాయాన్ని పెంచే మార్గాలని వివరించారు. జిల్లాలో డ్రిప్ సాగు కోసం ఇప్పటికే రూ.100 కోట్లు ఖర్చు చేసినట్టు వెల్లడించారు. కనగానిపల్లి మండలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటినీ రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ మండలానికి ఇప్పటికే రూ.7 కోట్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసమే పథకాలు అమలవుతున్నాయని స్పష్టం చేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకాల అమలుతో రైతుల్లో పండగ వాతావరణం నెలకొందని అన్నారు. కనగాన పల్లి మండలంలో ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను తెలుసుకొని లబ్ధి పొందుతు న్నారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాప్తాడు నియోజకవర్గ రైతులకు దాదాపు రూ.37 కోట్ల ఆర్థిక సహాయం అందిందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల అభివృద్ధి కోసం కలెక్టర్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి రూ.6.5 కోట్లు మంజూరు చేసిన కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ..రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆధునిక పద్ధతులతో సాగు చేయాలని సూచించారు.

ఉద్యాన పంటల సాగు ద్వారా ఆదాయం పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గంలోని 51,496 మంది రైతులకు "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకాల్లో భాగంగా రూ.36,04,72,000 విలువైన మెగా చెక్కును కలెక్టర్ టి.ఎస్. చేతన్, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి సవితమ్మ**




**శ్రీ సత్యసాయి బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా దర్శి మండలంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం రూ 2000 మరియు రాష్ట్ర ప్రభుత్వం రూ 5000 కలిపి మొత్తం రూ.7000 (అక్షరాలా ఏడు వేల రూపాయలు) మంజూరు చేస్తూ, వర్చువల్ లో రైతుల ఖాతాలలో శనివారం జమ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి కార్యక్రమం పెనుకొండ మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు యస్. సవితమ్మ హాజరయ్యారు. అన్నదాత సుఖీభవ మొదటి విడత నగదు విడుదల కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి సందేశాన్ని మంత్రివర్యులు, నియోజక వర్గంలోని వివిధ మండలాల నాయకులు మరియు రైతు సోదరులందరూ అక్కడ ఏర్పాటు చేసిన టీవీల ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద పెనుకొండ నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండ లాలలో 42503 మంది రైతు కుటుంబా లకు, 29 కోట్ల ఆరు లక్షల 39వేల రూపాయలల నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళు తుందని పేర్కొన్నారు రైతన్న బాగుంటేనే రాజ్యం కూడా బాగుంటుందని నినాదంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారికి న్యాయం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ఆర్డిఓ ఆనందకుమార్,ఏడీఏ కృష్ణ మీనన్, తహసిల్దార్ స్వాతి, ఎంపీడీవో నరేష్, యాదవ సంఘం డైరెక్టర్ కేశవయ్య , కురుబ సంఘం డైరెక్టర్ శ్రీనివాసులు, పెను కొండ టౌన్ కన్వీనర్ శ్రీరాముల యాదవ్, రూరల్ కన్వీనర్ ప్రసాద్ ,సోమందేపల్లి మాజీ జెడ్పిటిసి వెంకటరమణప్ప, భానుకీర్తి, రొద్దం మండల కన్వీనర్ నరహరి మండల నాయకులు మాధవనాయుడు, చిన్నపయ్య, చంద్రమౌళి, ఏవోలు కే.సి.చందన, విజయభారతి, రాజేష్ శంకర్ నాయక్ , పెనుకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల కన్వీనర్లు, కౌన్సిలర్లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.




# బళ్లారి రాఘవ జీవితం యువతకు ఆదర్శం

**- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**



**శ్రీ సత్యసాయి బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** నాటకరంగ మహనీయుడైన బళ్లారి రాఘవ జీవిత తత్వం యువతకు ఆదర్శం కావాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో శ్రీ బళ్లారి రాఘవ 145వ జయంతి మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ టి.ఎస్.చేతన్ హాజరై శ్రీ బళ్లారి రాఘవ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. తెలుగు నాటక రంగానికి బళ్లారి రాఘవ నటుడి గా మాత్రమే కాకుండా సమాజ మార్పుకు కృషిచేసిన మేధావిగా, వక్తగా, రచయితగా, దాతగా ఆయన పేరు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అనంత పురం జిల్లా తాడిపత్రి పట్టణంలో 1880 ఆగస్టు 2న జన్మించిన బళ్లారి రాఘవ చిన్న వయస్సులోనే నాటక రంగంలో అడుగుపెట్టి, తన అభినయం, వాక్చాతుర్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారని తెలిపారు. హరిశ్చంద్ర, పాదుకా పట్టాభిషేకం, సావిత్రి, బృహన్నల, రామరాజు చరిత్ర, రామదాసు, తప్పెవరిది, సరిపడని సంగతులు ..ఆయనకు బాగా పేరు తెచ్చిన నాటకాలని వారి అభినయానికి గాంధీ కూడా మెచ్చుకున్నారని కొనియాడారు. నాటకరంగం కోసం సంపాదించిన ధనాన్ని ప్రజల శ్రేయస్సు కోసం ఖర్చు చేసిన మహోన్నత వ్యక్తి రాఘవ అన్నారు. నటుడిగా మాత్రమే కాకుండా సమాజ సేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా ఆంగ్లవాదులకు వ్యతిరేకంగా ఉద్యమించటంలో, మహిళల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంలో, తెలుగు సాహిత్యాభివృద్ధికి నూతన ఒరవడి తెచ్చిన మహానుభావులలో ఒకరిగా గుర్తింపు పొందారన్నారు. ప్రతి విద్యార్థి బళ్లారి రాఘవ జీవితం నుంచి తాము నేర్చుకోవలసిన పాఠాల్ని తెలుసుకోవాలి. కళను, సాహిత్యాన్ని దేశభక్తికి, నైతిక విలువలకు వేదికగా మార్చిన ఆయన జీవితం, నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఇన్‌చార్జి, డీఆర్డీఏ పిడి నరసయ్య, కలెక్టరేట్ ఏవో వెంకట నారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు డ్యాంకు నీరందించడమే లక్ష్యం

## - ఎమ్మెల్యే పరిటాల సునీత



ఒక రైతు బిడ్డగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకుంటున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండల కేంద్రంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ 2025-26 కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎన్.చేతన్ ధర్మవరం ఆర్డీఓ మహేష్ హాజరయ్యారు. రాప్తాడు నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన 52వేల రైతు కుటుంబాలకు రూ.37కోట్లు మెగా చెక్కును ఎమ్మెల్యే కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నాము. ఇందులో అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ మొదటి విడత కింద రైతులకు రూ.7000 అందించామన్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు మీ ఖాతాలో పడిన వాళ్ళు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొన్ని సాంకేతిక కారణాలతో అలా జరిగి



ఉంటుంది. సాంకేతిక సమస్యను పరిష్కరించి అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. పేరూరు జలాశయానికి నీరందించేందుకు గత టీడీపీ ప్రభుత్వంలో రూ.803కోట్ల అంచనాలతో రూ.565కోట్లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించామ న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మీద మాపైన నమ్మకంతో 2016లో రైతులు భూములు ఇచ్చారన్నారు. కానీ నేటికీ చాలా మంది రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఎన్నికల ముందు నేటి ధరల ప్రకారం పరిహారం ఇస్తామని చెప్పామని అది కూడా త్వరగా అమలయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈసారి మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకతీతంగా డ్రిప్ స్ప్రింకర్లు అందిస్తున్నామని అన్నారు. సబ్సిడీ డ్రిప్ ఒకసారి మంజూరైతే 7 సంవత్స రాల వరకు మళ్లీ తీసుకునే అవకాశం ఉండదు. అందువలన ఆ పరిమితిని 3లేక 4సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ ప్లాంటేషన్ అదనంగా ఇంకో 2వేల ఎకరాలకు అనుమతి ఇవ్వాలన్నారు. గోకులం షెడ్లు మరో 2వందలు మంజూరు చేయాలన్నారు. రీసర్వేలో జాయింట్ ఎల్.పి.ఎం సమస్యలతో పథకాలు వర్తించక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. మనం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ చేసిన ప్రతి పనిని ప్రజలకు తెలియజేస్తూ చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకుంటూ మండల నాయకులను కార్యకర్తలను ప్రజలను సమన్వయం చేసుకుని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్‌లో ముఖ్యమైన హామీ అమలు

- అన్నదాతలకు డబుల్ సంక్షేమం
- అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ మొదటి విడత ప్రారంభం
- 48.86 లక్షల మంది రైతులకు ఖాతాలలో నగదు జమా
- హర్షం వ్యక్తం చేసిన మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దిన్



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో హామీని నెరవేర్చారని అనంతపురం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దిన్ హర్షం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా దర్శి మండలం ఈస్ట్ వీరాయపాలెం గ్రామం నుంచి శనివారం అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం 2025 - 26 మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని రైతన్నల ఖాతాలకు ఆర్థిక సహాయాన్ని జమ చేయడం జరిగిందన్నారు. దీంతో అన్నదాతకు డబుల్ సంక్షేమం.. రెట్టింపు సంతోషం లభించిందని గౌస్ మొద్దిన్ తెలిపారు. రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రూ.3,174.43 కోట్లను అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద జమ చేశారన్నారు. అనంతపురం జిల్లాలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి కలిగిందన్నారు. అర్హులైన రైతుకు ప్రతి ఏటా 20 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి.. ఈరోజు మొదటి విడతలో 7,000 రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం చేశారన్నారు. అన్నదాతల కుటుంబాల్లో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వం లక్ష్య మని చెప్పి ఇచ్చిన మాటను నెరవేర్చడంతో సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు లకు రాష్ట్ర రైతన్నల తరుపున గౌస్ మొద్దిన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన

# మహోన్నత వ్యక్తి బళ్ళారి రాఘవ

- ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా
- జిల్లా పోలీసు కార్యాలయంలో బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ...... తెలుగు నాటక రంగానికి కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ప్రఖ్యాత సాహితీవేత్త, నాటక కళాకారుడు, కవి బాళ్లారి రాఘవ గారు. తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన మహెూన్నత వ్యక్తి. 1878లో కృష్ణా జిల్లా గుడివాడలో జన్మించిన రాఘవ గారు, చిన్ననాటి నుంచే నాటకాల పట్ల ఆసక్తి చూపారు. ఆయన రచించిన ప్రముఖ నాటకాలు "రఘునందన", "హరిశ్చంద్ర", "ద్రౌపది" వంటి క్లాసిక్ నాటకాలు నాట్యరంగంలో చరిత్రాత్మక స్థానం సంపాదించుకున్నాయి. తెలుగు నాటకరంగానికి నూతన శైలిని పరిచయం చేసిన రాఘవ, నాటక ప్రదర్శనల్లోని పాత్రలలో జీవం పోసే మేటి నటుడిగా కూడా పేరు గడించారు. ఆయన నటన, వాక్చాతుర్యం, అభినయం తెలుగు ప్రేక్షకుల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. బళ్లారి రాఘవ సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం పలు పురస్కారాలు ప్రదానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీతో పాటు ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, ఆర్ఎస్ఐలు మగ్బుల్, రమేష్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# స్వామిత్వా రీ సర్వేపై గ్రామసభ

**చెన్నూరు - సూర్య వాస్తవం, ఆగస్టు 02 :** చెన్నూరు మండలం, రామనపల్లి గ్రామ పంచాయతి నందు నిన్నటి దినము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా గ్రామ సచివాలయ ఉద్యోగులతో ప్రారంబించిన స్వామిత్వ కార్యక్రమానికి సంబంధించి గ్రామ సభ నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి చెన్నూరు మండల డిప్యూటీ ఎం.పి.డి.ఓ గంగనపల్లి సురేష్ బాబు, రామన పల్లి పంచాయతి కార్యదర్శి మేడా గురువేశ్వర రావు, సచివాలయ సిబ్బందితో పాటు రామనపల్లి ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ ఎం.పి.డి.ఓ సురేష్ బాబు మాట్లాడుతూ గ్రామ కంఠం క్రింద అనుభవ ఆధీనములో ఉన్న ఇళ్ళు, ఇంటి స్థలములకు చట్ట పరమైన యజమానులను నిర్ధారించ డంతో పాటు వారికి యాజమాన్యపు ధ్రువపత్రంతో పాటు




చట్ట భద్రత కలిపించే ముఖ్య ఉద్దేశముతో ప్రభుత్వము స్వామిత్వ కార్యక్రమమును మొదలు పెట్టినారని, ఈ కార్యక్రమము ను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు స్వామిత్వ కార్యక్రమములో ఉద్యోగులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ప్రజలకు ఏమైనా ఈ స్వామిత్వ సర్వేలో సమస్యలు ఉన్నట్లు యితే అర్జీ రూపములో తెలియజేయాలని, వంశపారం పర్యంగా సంక్రమించే ఆస్తులపైన ఏమైనా భాగపరిష్కార సమస్యలు ఉన్నట్లయితే సామరస్య పూర్వకముగా పరిష్కారము చేయుటకు మా అధికారుల కు పూర్తి సహకారము అందించాలని పిలుపునిచ్చారు. ఈ గ్రామ సభకు హాజరయిన మరియు ఈ స్వామిత్వ కార్యక్రమంలో పాల్గొని సర్వే నిర్వహించే ఉద్యోగులకు ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్న యెడల వారికి మా పూర్తి సహకారము అందించ గలమని, స్వామిత్వ సర్వే చేయు సమయములో ఎటువంటి తప్పులు లేకుండా సర్వే చేయవలసినదిగా ఆదేశిస్తూ, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంకనే సామర స్యంగా పరిష్కరించల ప్రజల తో తీసుకురావాలని సర్వేలో పాల్గొనే ఉద్యోగులకు తెలిపారు. ఈ స్వామిత్వ గ్రామ సభకు హాజరయిన ప్రజలకు, ఉద్యోగులకు అభినందలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు.





## సీఎం చిత్రపటానికి

# నవ ధాన్యాలతో అభిషేకం



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 02 :** రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిన నేపథ్యంలో రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలంలో ఒక రైతు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియ జేస్తూ ఒక వినూత్న కార్యక్రమం చేపట్టారు. తన అరటి తోటలో చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎన్.చేతన్ ధర్మవరం ఆర్డీఓ మహేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సునీత జిల్లా కలెక్టర్ ఆర్డీఓ కలిసి దాదులూరు సమీపంలో గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన గోరు చిక్కుడు పరిశ్రమ భవనాలను పరిశీలించారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో రూ.5కోట్ల నిధులతో గత టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టగా ఇంకా అవి అసంపూర్తిగా ఉన్నాయని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ కు వివరించారు. దీనిని వ్యవసాయ మార్కెటింగ్ లేక ఇతర అవసరాలకు ఉపయోగపడే విధంగా చూడాలని కలెక్టర్ ను కోరారు. దీనిపై కలెక్టర్ సాను కూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండల టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# రైతులకు మేలు చేసే ప్రభుత్వం టీడీపీ



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 02 :** రాష్ట్రంలోని రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ రైతాంగాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మన టిడిపి ఒక్కటే అని మండల కన్వీనర్ పంపుకొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు తెలియజేశారు. రాప్తాడు మండల పరిధిలోని గాండ్లపర్తి పుల్లలరేవు జి.కొత్తపల్లి గ్రామాల తో పాటు మిగతా 13 పంచాయతీల్లో టిడిపి నాయకులు రైతులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత ధర్మవరం నియోజవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, ధర్మవరపు మురళి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి విడత డబ్బులు రూ.7000 రైతుల అకౌంట్ లో జమ చేసినారు. రైతులు ప్రజలు టిడిపి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామాల్లో సంబరాలు చేసుకున్నారు.

# పీఎం కిసాన్ నగదు లబ్ధిదారునికి అందజేత




**గాండ్లపెంట- సూర్య వాస్తవం, ఆగస్టు 2 :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, గాండ్ల పెంట మండలంలో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన క్లైమ్ అమౌంట్ లబ్ధిదారుడు రవి అకౌంట్లో 2 లక్ష రూపాయలు పడ్డాయి. ఈ సందర్భంగా గాండ్లపెంట ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ భరత్ ప్రవీణ్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ వీర మారుతి నారాయణ, నీరజ డమ్మీ చేక్ అంద జేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ భరత్ ప్రవీణ్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ వీర మారుతి, నారాయణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకాలను వినియోగించు కోవాలని తెలియజేశారు. మే నెల, జూన్ నెలలో మినిమం బ్యాలెన్స్ ఉంచుకోవాలని తెలిపారు. శాంతమ్మ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నందు అకౌంట్ కలది. 26 ఏప్రిల్ 2024 అనారోగ్య కారణంగా మరణించింది ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన ప్రీమియం చెల్లించింది. నామినీ కుమారుడు రవికి అకౌంట్ ఖాతా నందు 1ఆగస్టు 2025 రెండు లక్షల రూపాయలు పడ్డాయి. లబ్ధిదారుడు రవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, బ్యాంకు సిబ్బందికి, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ వీర మారుతి, నారాయణ, నీరజ, మల్ల మీదపల్లి బ్యాంకు బిసి శ్రీనివాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్యాంకు సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

### ఎస్టీ కాంపోనెంట్‌ను వినియోగించుకొని
# గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి
### - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి-సూర్య వాస్తవం, ఆగస్టు 2:** ఎస్టీ కాంపోనెంట్‌ను వినియోగించుకొని గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన జిల్లాస్థాయి షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ (ఎస్టీ సబ్ ప్లాన్) కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి తేజస్విని, అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఎస్టి కాంపోనెంట్ లో హౌసింగ్ పంచాయతీరాజ్ తదితర శాఖలకు కేటాయించిన బడ్జెట్‌పై జిల్లా కలెక్టర్కు, కమిటీ సభ్యులకు వివిధఅంశాలను వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి బడ్జెట్లో 5.53 శాతం ఎస్టి కాంపోనెంట్ కింద కేటాయిం చిందని అన్నమయ్య జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ఇదే శాతంలో కేటాయించ బడిందన్నారు. ఎస్టి కాంపో నెంటులో వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెట్ను వినియో గించుకొని గిరిజనుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలపై కాంగ్రెస్ శ్రేణుల ఫిర్యాదు



**కుప్పం - సూర్య వాస్తవం, ఆగష్టు 2:** కుప్పం నియోజకవర్గ పరిధిలోని రామకుప్పం మండలం మణింద్రం ఎంపీటీసీ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గీత నామి నేషన్ వేసేందుకు వెళుతున్న కారును అడ్డగించి కారు అద్దాలను ధ్వంసం చేసిన ఘటన పై జిల్లా ఎస్పీ మణికంత చందోల్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రామకుప్పం లో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ దాఖలు చేసేందుకు వెళుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలపై తెదేపా శ్రేణులు దాడి చేశారని ఆ పిర్యాదు లో పేర్కొన్నారు. ఈ నామినేషన్ ప్రక్రియ ను పర్యవేక్షించేందుకు వెళ్ళిన చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్, ఏపీ సీసీ అధికారి ప్రతినిధి బి. శివశంకర్, కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఆవుల గోపి లపై రామ కుప్పం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, వారి అను చరులు భౌతిక దాడికి పాల్పడ్డారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. నామినేషన్ వేయకుండా ఆడుకోవడాన్ని నిరసిస్తూ రామకుప్పం మండలంలో శాంతిభద్రతలు కాపాడాలని తెలుగుదేశం పార్టీ గూండాల ఆగడాలను అరికట్టాలని చిత్తూరు జిల్లా ఎస్పీ మణి కంఠ చందోల్‌ను ఆయన నివాసం వద్ద కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్డి. రమేష్ బాబు, పూతలపట్టు నియోజకవర్గం కోఆర్డినేటర్ పి.ప్రభా కర్, డిసిసి ఉపాధ్యక్షులు రవీంద్ర రెడ్డి, అసంఘటిత కార్మిక విభాగ జిల్లా అధ్యక్షుడు భాగ్యరాజ్, డిసిసి కోశాధికారి కుమారి రెడ్డి, పలమనేరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రహీం ఖాన్, వెదురు కుప్పం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 2 :** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు టిడిపి ప్రభుత్వం ఆయా గ్రామాలలోనే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని టిడిపి కన్వీనర్ పంపుకొండప్ప ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాప్తాడు మండలంలోని గొందిరెడ్డిపల్లి పుల్లలరేవు గ్రామాలలో ప్రజల సమస్యలను అర్జీల రూపంలో తీసుకున్నారు. చిన్న చిన్న సమస్యలను అక్కడే పరిష్కరించారు. పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల కన్వీనర్ పంపుకొండప్ప మండల ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట క్రిష్ణ క్లస్టర్ ఇంచార్జ్ రాము గొందిరెడ్డిపల్లి సర్పంచ్ సీనయ్య ఎంపీటీసీ జాఫర్ డీలర్ మహమ్మద్ అలీ ఫీల్డ్ అసిస్టెంట్ ఉజ్జినేశ్వర్ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**పెళ్లకూరు, సూర్య వాస్తవం, ఆగస్టు 02:** తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం తాల్వా యిపాడు అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆగస్ట 1నుండి 7 వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో సుపర్ వైజర్ సాయి లక్ష్మి తల్లి పాలు ప్రాముఖ్యత గురుంచి , గర్భవతులకు, బాలింతలకు, తల్లిపాలకు మద్దతు నిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సహానికి ప్రాధాన్యతఇద్దాం. అదేవిధంగా, తల్లిపాలు బిడ్డ హక్కు, తొలిటీకా, జీవితానికి కవచం మరియు ఆరోగ్యభవితకు బలమైన పునాది! తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డ కే కాదు తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, రక్షణ లభిస్తుంది! అని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్ మెంట్ వారు, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయలు, ఆశాలు, పాల్గొన్నారు.

# అన్నదాతలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు

- తొలి ఏడాది సాయం ఎగ్గొట్టి, నేడు కోతలు పెట్టి, భారీగా తగ్గించిన అన్నదాత సుఖీభవ లబ్దిదారుల సంఖ్య
- రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది దూరం
- పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలి
- వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్



**రాయచోటి-సూర్య వాస్తవం, ఆగస్టు 2:** కూటమి ప్రభుత్వం రైతులకు వెన్నుపోటు పొడిచిందని, ఇప్పుడు అందిస్తున్నది అన్నదాత సుఖీభవ కాదని కోతల సుఖీభవ అని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రైతు ప్రతి రోజూ రెక్కాడితే కానీ డొక్కాడని రైతును మోసం చేయడం అన్యాయమన్నారు. చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టో లో క్రమం తప్పకుండాఅన్నదాత సుఖీభవ (రైతు భరోసా) క్రింద కేంద్రంతో సంబంధం లేకుండా, రూ.20 వేలను ఒకే సారి అందజేస్తామని చెప్పారన్నారు. పోయిన ఏడాది 2024-2025 ఆర్థిక సంవత్సరానికి పూర్తిగా ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా, చెప్పిన రూ 20 వేలను ఎగరకొట్టి రైతన్నకు మోసం చేసారన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ అయిపో తున్న తరుణంలో తూతూ మంత్రంగా నేడు రూ.5వేలను రైతుల ఖాతాలలో వేస్తూఆర్భాటంచేస్తున్నారన్నారు. అది కూడా గత జగన్ ప్రభుత్వంలో ఇస్తున్న లబ్ధిదారుల రైతుల కంటే రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది లబ్ధిదారుల రైతులకు తక్కువగా ఇస్తున్నారన్నారు. రైతులపై కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం, విలువ వున్నా వారి చెప్పిన మేరకు ఇప్పుడు ఇస్తున్న రూ 5 వేలుతో పాటు బాకీ పడ్డ రూ 35 వేలును వెంటనే వడ్డీతో సహా రైతుల ఖాతాలలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**రైతులను మోసం చేయడం సమంజసమా?**

గత ఎన్నికల ముందు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయానికి దన్నుగా ఉండేందుకు తన మ్యానిఫెస్టోలో పెట్టుబడి నిధి క్రింద నాలుగు సంవత్స రాలకు ఏటా ప్రతి రైతుకు రూ12,500 చొప్పున రూ.50 వేలు అందిస్తామని హామీ ఇచ్చి, ఎన్నికలు అయిన తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత, కేంద్రం ప్రభుత్వం ఇవ్వడంతో రైతు సంక్షేమం దృష్ట్యా అదనంగా కలిపి రూ 12,500ను రూ.13,500 చేసి ఐదేళ్ల పాటు అందించేందుకు నిర్ణయించి ఏటా రూ 13,500 చొప్పున ఐదేళ్లకు గాను రూ.67,500 ను అందించి, రైతులపై తన చిత్తశుద్ధిని జగన్ చాటుకు న్నారన్నారు. ప్రతి ఏడాది రూ 20 వేలు ఇస్తామని చెప్పి, ఒక్క ఏడాది పూర్తిగా ఎవర గొట్టి, ఇప్పుడు కేవలం రూ 5 వేలును ఇవ్వడం రైతును మోసం చేయడం సమం జసమా అని ఆయన ప్రశ్నించారు. మామిడి రైతుల దగ్గర ఇన్సూరెన్స్ కట్టించు కున్నారే కానీ ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ఏ రైతుకూ పరిహారం వచ్చింది లేదన్నారు. ఖరీఫ్ అయిపోయి వచ్చింది రాయలసీమ ప్రాంతం లో నెలకొన్న వర్షాభావ పరిస్థితులవల్ల ఎక్కడా కూడా వేరుశనగ పంటనూ ఐదు శాతం కూడా సాగు చేయక, ఎటువంటి ఆహార పంటలు పెట్టుకోలేక రైతుల పరిస్థితి దారుణంగా ఉందని ఆయన ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. ఒకటిన్నర సంవత్సర కాలం నుంచి రైతులకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. ఇన్ పుట్ సబ్సిడీ, పంటల బీమా లుఅందలేదన్నారు. తన కడుపు మాడ్చుకొనైనా, పదిమందికి అన్నం పెట్టే రైతన్నను ఏరకంగానూ ఆదుకోకపోవడం, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడాన్ని వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. వ్యవసాయ మీద ఆధారపడిన రైతులకు మేలు చేయకపోతే వాళ్ళ ఉసురుతగులుతుందన్నారు.

### సంక్షేమ పథకాలను
# రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





కదిరి - సూర్య వాస్తవం, ఆగస్టు 2 : రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతులకు రుణాలను పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతల కళ్ళల్లో ఆనందం నింపుతూ, రైతుల కళ్ళల్లో పండుగ వాతావరణం నింపడమే సీఎం చంద్రబాబు ధ్యేయమన్నారు అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో భాగంగా హామీ ఇచ్చారని ఇచ్చిన మాట మేరకు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారం భించడం హర్షనీయమన్నారు. అన్నదాత సుఖీభవబిసీఎం కిసాన్ పథకం ప్రారంభించి 44 981 రైతు కుటుంబా లకు 30 కోట్ల 63 లక్షలు మెగా చెక్కును రైతులకు అందజేశారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను ఇదివరకే నెరవేర్చిన అనంతరం నేడు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించడం రైతుల కళ్ళల్లో సంతోషాన్ని చూస్తున్నామని అంతేకాకుండా రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రారంభిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీవీఎస్ శర్మ, వ్యవసాయ శాఖ అధికారులు కదిరి నియోజకవర్గం పరిశీల కులు వహీద్ హుస్సేన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి.వి పవన్ కుమార్ రెడ్డి, బిజెపి నాయకులు కేశవరెడ్డి, జనసేన కదిరి నియోజకవర్గ ఇన్చార్జి భైరవ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాద్ ఉన్నిసా బావుద్దిన్, మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్ భాను, తెలుగుదేశం పార్టీ రూరల్ కన్వీనర్ చెన్నకేశవులు, టిడిపి నాయకులు కేస్ బహావుద్దిన్, గొల్లోల చెరువు సింగల్ విండో ప్రెసిడెంట్ నాగూర్ శ్రీనివాసులు రెడ్డి నాగేంద్ర, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేదవాడి ఆకలి తీర్చేది అన్నా క్యాంటీన్
### - ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్‌కు భూమి పూజ



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో 65 లక్షల నిధులతో ప్రతి రోజు ఒక పూటకు 3వందల మందికి పైగా 5 రూపా యలకే ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం అందించాలన్న తపనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నారని ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ అన్నారు. పత్తికొండ పట్టణంలోని గ్రామ పంచాయితీ సమీపంలో అన్న క్యాంటీన్ కు ఎంఎల్ఏ కే ఈ శ్యాం కుమార్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తెరిచేందుకే అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకు టిఫిన్ ఐదు రూపాయలకు భోజనం అందిస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లను నిర్వీర్యం చేసి పేదవాడి కడుపు కొట్టారని అన్నారు. ఇప్పటివరకు పట్టణాలకు, జిల్లా కేంద్రాలకు పరిమితమైన అన్న క్యాంటీన్లను మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయడం చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంపీడీవో , పంచాయతీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన పట్టణ కమిటీ ఎన్నిక



**రాయదుర్గం- సూర్య వాస్తవం, ఆగస్టు 2:** రాయదుర్గం పట్టణం ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో శనివారం ఎస్ఎఫ్ఐ రాయదుర్గం పట్టణంలో సమావేశంలో నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ అన్నారు. రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన 6400 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 ను రద్దు చేసి ప్రైవేట్ ఏయిడెడ్ విద్యాసంస్థల పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ కల్పించే విధంగా జీవోను రద్దు చేయాలి విద్యార్థులకు ఉన్నత విద్యను అవకాశాలు పెంచాలని. అదేవిధంగా డిగ్రీ హానర్స్ విధానాన్ని రద్దు చేయాలి విద్యార్థులకు కోర్స్ ఎంపిక చేసే హక్కులను కాలరాస్తుందని పరీక్షా విధానం అంతా గందరగోళం ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న సంక్షేమ హాస్టళ్లు రోజురోజుకు దిగజారుతుంది. సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. చదువు పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్డగోళంగా వేల, లక్షల రూపాయలు దోచుకుంటున్నాయని వారన్నారు. తల్లికి వందనం ఎలాంటి షరతులు లేకుండా అందరికీ అమలు చేయాలని వారు అన్నారు. అలాగే కొన్ని సంక్షేమ వసతి గృహాలు సొంత భవనాలు ఉన్న కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. చాలావరకు అద్దె భవనాల్లో హాస్టల్లో ఉంటున్నారని వారికి ఎలాంటి ప్రభుత్వం మోసం చేస్తుందని వారన్నారు. ఈ విధంగా ఉంటే విద్యార్థులు విద్యకు దూరమవుతారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పి వారు అన్నారు. అనంతరం రాయదుర్గం పట్టణ కమిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శు లుగా గౌతమ్ మహమ్మద్ వలి ఉపాధ్యక్షులుగా సాయి జస్వంత్ అల్తాఫ్ అనిల్ సహాయ కార్యదర్శు లుగా రాజేష్ అభి కిరణ్ అరవింద్ పట్టణం కమిటీ సభ్యులుగా నవీన్ పవన్ రాజశేఖర్ జాన్ రంజిత్ గణేష్ జయ కృష్ణ ఇర్ఫాన్ చిన్న మొత్తం 14 మంది సభ్యులతో నూతన నగర కమిటీ ఎన్నుకోవడం జరిగిందని వారన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు
# అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్

**- మొదటి విడత క్రింద 1,88,408 మంది రైతులకు రూ.127.89 కోట్లు జమ**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**








**రాయచోటి - సూర్య వాస్తవం, ఆగస్టు 02:** జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధిఅందాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందులో భాగంగా జిల్లాలో మొదటి విడత కింద1,88,408 మంది రైతులకు రూ.127.89 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారం రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం, చిన్న మండెం మండల కేంద్రంలోని 2 వ గ్రామ సచివాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 2025-26 మొదటి విడత కార్య క్రమంలో పాల్గొని ప్రకాశం జిల్లా నుండి వర్చువల్ విధా నంలో రాష్ట్ర ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పండుగ వాతావరణంలో జరుపుకుంటున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో అర్హులైన రైతులందరికీ ప్రభుత్వము లబ్ధి చేకూరుస్తుంద న్నారు. రైతులందరికీ ప్రతి ఏడాది 20 వేల రూపాయలు జమచేయబడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 2000 రూపాయలకు అదనంగా అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 3 విడతలలో రైతుల ఖాతాలలో నేరుగా జమ చేయ డం జరుగుతుందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 5 వేలు, కేంద్ర ప్రభుత్వం 2 వేలు మొత్తంగా 7 వేల రూపాయలు ప్రతి రైతు ఖాతాలో చిన్నా సన్నకారు రైతు నుండి అందరి రైతులకు కూడా జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. రబీ కాలంలో 7 వేలు, వేసవి కాలంలో మిగిలిన 6 వేల రూపాయలను జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 14 వేల రూపాయలు రకేంద్ర ప్రభుత్వం ద్వారా 6 వేలు మొత్తంగా రూ.20 వేల ను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుంద న్నారు. రైతులు విత్తు చేసే సమయానికి ఉప యోగపడే విధంగా నగదు జమ చేయడం జరుగుతోందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం , పెన్షన్, దీపం, అన్నదాత సుఖీభవ పథకాల లబ్ది చేకూరుతోందని సంబంధిత పథకాల లబ్ధి లబ్ధిదారులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎవరికైతే గతంలో రీ సర్వే జరిగినపుడు జాయింట్ ఎల్ పి ఎం గా పడియున్నాయో జాయింట్ ఎల్పిఎంను విడదీయడానికి సంబంధించి గతంలో 550 రూపాయలు సర్వీస్ ఛార్జి ఉండేదని, దానిని ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని, ఇప్పుడు దానిని కేవలం 50 రూపాయలు చెల్లిస్తే రీ సర్వేలో వాటిని ఎవరి భూమి వారికి విడదీయడం జరుగుతుందన్నారు. అలాగే భాగపరిష్కారాలు కానివి, కోర్టులో కేసులో ఉన్నవి, అలాంటి మాత్రమే చేయడానికి వీలుపడదని, మిగిలినవన్నీ కూడా తహసీల్దార్ ద్వారా, సర్వే టీం ద్వారా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఎవరికైతే ఇలాంటి సమస్యలు ఉన్నాయో వారు 50 రూపాయలు చెల్లించి సమస్యను పరిష్కరించు కోవచ్చున్నారు. రైతులందరూ ఈ విషయాన్ని గుర్తించుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో దాదాపు 900 మంది రైతుల ఎన్ పిసిఇనాక్టివ్ లో వున్నాయని ఈకేవైసీ కానీ వారు బ్యాంకుకు వెళ్లి వారి ఆధార్ కార్డును అనుసంధానం చేసుకుంటే వారి ఖాతాల్లో కూడా డబ్బులు జమ అవుతాయన్నారు. గల్ఫ్ లేదా ఇతర దేశాలకు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారి పేరుమీద భూమి ఉన్నట్లైతే వారు వచ్చినపుడు ఈ కేవైసి చేయించుకుంటే వారికి కూడా ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం చిన్నమండెం రైతులకు 27.33 కోట్ల మెగా చెక్కును లక్ష్మీ ప్రసాద్ రెడ్డి డిసిఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ నారాయణ లతో కలిసి జిల్లా కలెక్టర్ అందజేసారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ నారా యణ, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.శివ నారాయణ, తహసిల్దార్ నరసింహులు, ఎంపీడీవో రామచంద్ర, అగ్రికల్చర్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రైతులు, ప్రజాప్రతి నిధులు, సర్పంచ్, ఎంపీటీసీలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## రైతులకు అండగా ప్రభుత్వం

**- అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్**

**పామిడి- సూర్య వాస్తవం, ఆగస్టు 2:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల లో భాగంగా శనివారం రోజున అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు నియో జకవర్గంలో గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ నందు అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, ఎమ్మెల్యే, సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, కేసీ హరి హాజరవడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఎడ్లబండి మీద ఎక్కి రైతులకు అభివాదం చేశారు అనంతరం ర్యాలీగా వెళ్లి మార్కెట్ యార్డ్ నందు అన్నదాత సుఖీభవ కార్యక్రమం లైవ్ టెలికాస్ట్ ను వీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు చెప్పిన విదంగా రైతన్నకు అండగా నిలిచేందుకు సంవత్సరానికి 20వేల రూపాయలు కేంద్రం సహాయం కల్పించి అండగా నిలుస్తున్నారు ఇంతకుముందు ప్రభుత్వం లో 7500ఇచ్చారు ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం 14000 రూపాయలు ఇస్తుంది ఇలాంటి ముఖ్యమంత్రి ని మనం మళ్ళీ కచ్చితంగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు.. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు జీవనాధారం



**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** బిడ్డ జన్మించిన మొదటి గంటలోనే తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వలన జీవ రక్షణ కలుగు తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్న పేర్కొన్నారు. రాప్తాడు మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ను నిర్వహించారు.తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం పాలిచ్చే తల్లులందరికీ మద్దతు ప్రకటిద్దాం తల్లిపాలు ఇవ్వడం ఎంపిక కాదు అది నిబద్ధత. తల్లిదండ్రులకు చేయూతనిద్దాం తల్లిపాల సంస్కృతిని కాపాడుదాం అనే నినాదాలతో రాప్తాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా సూపర్వైజర్ నాగరత్న మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని అంగన్వాడీ సెంటర్లలో ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బిడ్డ సంపూర్ణ మానసిక వికాసం బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలతోనే సాధ్యమని తెలిపారు. తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని అన్నారు మీ బిడ్డలకు ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితాన్ని ఇవ్వాలను కుంటే తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## అహుడా లేఔట్లను తనిఖీ చేసిన ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, ఆగస్టు 02 :** కూడేరు మండల కేంద్రంలోని అహుడా లేఔట్‌ను బ్రాహ్మణపల్లి గ్రామం వద్దనున్న అహుడా లేఔట్ ను శనివారం ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా అహుడా లేఔట్ లలో మౌలిక సదుపాయాల కల్పన గురించి ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. కూడేరు మండల కేంద్రంలోని అహుడా లేఔట్ చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు పూర్తి చేయా లని, లేఔట్ వద్ద ఇది అహుడా లేఔట్ అన్న శాశ్వత హోర్డింగ్ ను ఏర్పాటు చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బ్రాహ్మణపల్లి అహుడా లేఔట్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ మహబూబ్ భాష, అహుడ ఈఈ దుష్యంత్, డిఈ రేవంత్, రీసర్వే డిటీ ప్రసాద్, వీఆర్వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 371 మంది రైతులకు అన్నదాత సుఖీభవ

**- మెగా చెక్కు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు**
**- ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు**




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 2:** ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ అందించి వ్యవసాయానికి మరింత ఊతమిచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 371మంది రైతులకు అన్నదాత సుఖీభవ అందింది. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం వీరాయపాలెంలో సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించగా.. నాగిరెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రం నుంచి ఈ కార్యక్రమంలో నియో జకవర్గ టిడిపి నాయకులు, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. నారాయణపురం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో మొత్తం 371మంది రైతులకు గాను.. రూ.25.97లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు. వ్యవసాయశాఖ అధికారులు, టిడిపి నాయకుల చేతుల మీదుగా రైతులకు ఈ చెక్కును అందజేశారు. ఇందులో పిఎం కిసాన్ కింద రూ.7.42లక్షలు, అన్నదాద సుఖీభవ కింద రూ.18.55లక్షలు విడుదలైంది. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ వల్ల రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి జరిగింద న్నారు. మొత్తం రూ.2,342.92 కోట్లు రైతుల ఖాతాలో నేరుగా జమ చేశారన్నారు. పీఎం కిసాన్ పథకంలో ఏడాదికి కేంద్రం రూ.6 వేల సాయం - అన్నదాత సుఖీభవ కింద మరో రూ.14 వేలు కలిపి ప్రభుత్వం ఇస్తున్నట్టు చెప్పారు. ఇందులో మొదటి విడుతగా 7వేల రూపాయల సాయం అందిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతులకు ఇంత పెద్ద ఎత్తున సాయం చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలతో పాటు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను కూడా తీరుస్తున్నట్టు చెప్పారు. అందుకే అన్ని వర్గాల్లో ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారిని రోజా పుష్పలత, ఎమ్మార్వో హరికుమార్, ఏఈఓలు మల్లికార్జున, మురళికృష్ణ, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి యువ నాయకుడు సుందర్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు ఆదినారాయణ, కేశవరెడ్డి, వడ్డే హరి, ఈశ్వరయ్య, భాగ్యరాజ్ నాయకులు కార్య కర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా బాలరాజు సత్యరాజు



**చెన్నూరు -సూర్య వాస్తవం, ఆగస్టు 2:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ జిల్లాకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులను పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో నియమించడం జరిగింది. ఇందులో సోషల్ మీడియా రాష్ట్ర సెక్రటరీగా చెన్నూరు కి చెందిన బాలరాజు సత్యరాజును నియమించడం జరిగింది. పార్టీకి తమ వంతు కృషి చేసిన వారిని గుర్తించి వారికి వివిధ విభాగాలలో పెద్ద పీఠ వేయడం జరిగింది. ఇందులో సోషల్ మీడియా యాక్టివిటీ లో సత్య రాజు తన స్థాయికి మించి పార్టీ కొరకు కష్టపడడం జరిగింది. దీనిని గుర్తించిన పార్టీ అదినాయకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సత్య రాజుకు పార్టీలో తగిన స్థానం కల్పించడంతో చెన్నూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారికి ఎప్పటికీ సముచిత స్థానం ఉంటుందని ఆయన నియామకం ద్వారా అందరికీ తెలిసింది. బాధ్యతాయుతంగా పార్టీ కోసం పని చేసే ఎవరికైనా పార్టీ పదవులతో పాటు మంచి గుర్తింపును కూడా ఇవ్వడం జరుగుతుందని పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు చర్చించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా రాష్ట్ర సెక్రటరీగా నియమితులైన బాలరాజు సత్యరాజు చెన్నూరులో శనివారం విలేకరులతో మాట్లాడుతూ, మా నాయకులు వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తను నన్ను నమ్మి తనకు ఇంతటి గౌరవప్రదమైన పదవి ఇచ్చినందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు, పాదాభివందనములు తెలపడంతో పాటు, తనను నియమించిన పదవికి న్యాయం చేస్తానని అహర్నిశలు పార్టీ అభివృద్ధి కొరకు తన వంతు అంకిత దీక్షతో కృషి చేస్తానని ఆయన తెలిపారు. అలాగే నా నియామం కొరకు దోహదపడిన కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి, కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పోచం రెడ్డి నరేన్ రామాంజుల రెడ్డికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )